# దిక్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

బుధవారం, డిసెంబర్ 18, 2024 | సంపుటి - 20 | సంచిక 79 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.







విద్యార్థులను స్థానికులుగా

## పరిగణించాలి

**జీవో 140ని సవరించాలి**

**ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థులకు హైకోర్టులో ఊరట**

**రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ**



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థులకు హైకోర్టు బిగ్? రిలీఫ్?ను కల్పించింది. ఇతర రాష్ట్రాల్లో ఉన్నతమైన వైద్యవిద్య కోసం వెళ్లి చదువునభ్యసించిన తెలంగాణ విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలని ధర్మాసనం పేర్కొంది.

మిగతా 2లో

# లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

**బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్**



- 129వ రాజ్యాంగ సవరణ ద్వారా సభలోకి బిల్లు
- ఓటింగ్ కోరిన విపక్ష సభ్యులు
- స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్
- అనుకూలంగా 269, వ్యతిరేకంగా 198 ఓటు
- ఒకే దేశం.. ఒకే ఎన్నికల బిల్లుకు లోక్‌సభ అనుమతి
- బిల్లును జేపీసీకి పంపేందుకు లోక్‌సభ ఆమోదం
- తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు
- రాజ్యాంగ విధ్వంసం అంటూ ఆందోళన
- రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమేనన్న టీఎంసీ

న్యూఢిల్లీ : కేంద్ర మంత్రి, తెలుగు దేశం పార్టీ సభ్యుడు పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఈ బిల్లును స్వాగతిస్తున్నట్టు తెలిపారు. జాతి నిర్మాణానికి ఈ బిల్లు దోహద పడుతుందని చెప్పారు. కాగా.. ఈ బిల్లును ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పలువురు సభ్యులు మాట్లాడుతూ.. ఈ బిల్లు ఆమోదం పొందితే కేంద్ర ఎన్నికల సంఘానికి మరిన్ని అధికారాలు ఇచ్చినట్టేనని తెలిపారు. అధికార పక్షానికి సభలో మూడింట రెండు వంతుల మంది సభ్యుల మద్దతు లేనప్పుడు ఈ బిల్లును ఎలా తీసుకువస్తారని ప్రశ్నించారు. ప్రధానంగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిం ది. వచ్చే ఏడాది ఈ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో తృణమూల్ సభ్యులు వ్యతిరేకించడం గమనార్హం. ఎన్డీయే కూటమి లోని జేడీయూ, జేడీఎస్ నాయకులు మౌనంగా ఉన్నారు. ఇక, బీజేపీ సభ్యులు మాత్రం ప్రతిపక్షాల వైఖరిని ఎండగట్టారు. ప్రతి బిల్లును అడ్డుకుంటున్నారని ప్రతిపక్ష సభ్యులు విమర్శిం చారు. దీనిపై చర్చ సాగుతుందని.. జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని బీజేపీ సభ్యులు తెలిపారు. 2లో



తెలంగాణలో అధికంగా

## చలితీవ్రత

**ఆదిలాబాద్ లో కనిష్ఠంగా 6.2 డిగ్రీల ఉష్ణోగ్రత**

**మరో రెండు రోజుల పాటు శీతల గాలులు వీచే అవకాశం**

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలులతో ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి పడిపోయాయి. 2లో

## మద్యం అమ్మకాలతో రూ.20వేల కోట్ల ఆదాయం

తెలంగాణలో ఎనిమిది నెలల్లో రికార్డు స్థాయి ఆదాయం

అసెంబ్లీలో ప్రకటించిన ఎక్సైజ్ శాఖ

హైదరాబాద్ : తెలంగాణలో మద్యం విక్రయాలతో ప్రభుత్వ ఖజానాకు 8 నెలల్లో రూ.20,903.13 కోట్ల ఆదాయం సమకూరినట్లు అబ్కారీ శాఖ వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు ఎక్సైజ్ శాఖకు మద్యం అమ్మకాలపై రెవెన్యూ రూపేణా రూ.10,285.58 కోట్లు విలువ ఆధారిత పన్ను రూపంలో రూ.10,607.55 కోట్లు వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ అసెంబ్లీలో ప్రకటించింది. తెలంగాణ శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు కేపీ వివేకానంద, హరీశ్ రావు, కౌశిక్ రెడ్డి, అనిల్ జాదవ్‌లు అడిగిన ప్రశ్నలకు అబ్కారీ శాఖ సమాధానం ఇచ్చింది. బెల్టు షాపులు ఎన్ని ఉన్నాయని సభ్యులు అడిగిన ప్రశ్నకు.. 2లో

## హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులుంటే సరే

**వాటి జోలికి వెళ్లబోమన్న కమిషనర్ రంగనాథ్**

**చెరువుల పరిసరాల్లో వ్యర్థాలు నింపితే చర్యలు**



హైదరాబాద్ : చెరువులను చెర పట్టి, ప్రభుత్వ భూములను కొల్లగొట్టి అక్రమ కట్టడాలను నిర్మించిన అక్రమార్కులకు హడలెత్తిస్తోన్న హైడ్రా సంచలన నిర్ణయం తీసుకుంది.. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులు తీసుకుని కట్టుకున్న నిర్మాణాల జోలికి వెళ్లబోమని హైడ్రా కమిషర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు.. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతి 2లో

# స్పోర్ట్స్ వర్సిటీ బిల్లుకు శాసనసభ ఆమోదం

యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్‌వర్సిటీ బిల్లుకు ఆమోదం

విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

తెలంగాణ జీఎస్‌టీ సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

**బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన బిల్లులకు ఆమోదం**

**ఎలాంటి చర్చ లేకుండానే మూడు బిల్లులకు ఆమోదం**

**జీఎస్టీ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి జూపల్లి**

**జీఎస్టీ చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం**

**ఎలాంటి చర్చ లేకుండానే జీఎస్టీ చట్ట సవరణ బిల్లుకు ఆమోదం**

**లగచర్ల ఘటనపై చర్చకు విపక్షాల పట్టు**

**సర్దిచెప్పేందుకు యత్నిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు**

**నల్లచొక్కాలతో అసెంబ్లీకి బీఆర్ఎస్..**

**ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై సభలో రగడ**

**నిరసనల మధ్య శాసనసభ నేటికి వాయిదా**



హైదరాబాద్ : లగచర్ల రైతుకు సంకెళ్లు వేయడంపై చర్చ జరపాలని డిమాండ్ చేసింది. వాయిదా తీర్మానాల కోసం బీఆర్ఎస్, బీజేపీ డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల నిరసనల మధ్యే శాసనసభ మూడు బిల్లులను ఆమోదించింది. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఆ తర్వాత సభ నేటికి వాయిదా పడింది. ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై సభలో రగడ చోటు చేసుకుంది. మంగళ వారం ఉదయం అసెంబ్లీ మొదలవగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. 2లో

తెలంగాణ శాసనసభ మూడు కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన మధ్య ఈ బిల్లులకు ఆమోదం తెలిపింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులకు ఆమోదం లభించింది. ఎలాంటి చర్చ లేకుండా బిల్లులను ఆమోదించారు. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చకు బీఆర్ఎస్ పట్టుబట్టింది.

## ప్రతి రోగికి సేవ చేయడమే లక్ష్యం కావాలి

ఆరోగ్య భారత్ నిర్మాణంలో వైద్యులు భాగస్వామ్యం అవ్వాలి

ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము పిలుపు



మంగళగిరి : ప్రతీ రోగికీ సేవలందించాలని, ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థులు డిగ్రీ పట్టాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడుతూ 'యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారు. 2లో



## ఎన్‌టీఏ 2025 పరీక్షల్లో అనేక విప్లవాత్మక మార్పులు

**ఉన్నత విద్యా సంస్థలకు ప్రవేశ పరీక్షలు మాత్రమే నిర్వహిస్తాం**

**ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షలు నిర్వహించదు**

**భవిష్యత్‌లో కంప్యూటర్ అడాప్టివ్ టెస్ట్, టెక్ ఆధారిత పరీక్షలు**

**నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తాం**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడి**

న్యూఢిల్లీ : ఎన్‌టీఏ 2025 పరీక్షల్లో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. ఎన్‌టీఏ 2025 నుంచి ఉన్నత విద్యా సంస్థలకు ప్రవేశ పరీక్షలు మాత్రమే నిర్వహిస్తుందని, ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షలు నిర్వహించదని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నుంచి నీట్-యూజీ పరీక్షను పెన్-పేపర్ విధానంలో నిర్వహిం చాలా లేదా ఆన్‌లైన్‌లో నిర్వహిం చాలా అనే అంశంపై ఆరోగ్య మంత్రిత్వ శాఖతో చర్చిస్తున్నామని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. భవిష్యత్‌లో కంప్యూ టర్ అడాప్టివ్ టెస్ట్, టెక్ ఆధారిత ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం చూస్తోందని ఆయన అన్నారు. 2లో

## గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**ట్రక్కును ఢీకొన్న ప్రైవేట్ బస్సు.. ఆరుగురు మృత్యువాత**



గాంధీనగర్ : గుజరాత్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భావ్‌నగర్ జిల్లాలోని జాతీయ రహదారిపై డంపర్ ట్రక్కును ఓ ప్రైవేట్ బస్సు బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. మంగళ వారం ఉదయం 6 గంటల సమయం లో ట్రాపాజ్ గ్రామ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. 2లో

# రూ.లక్ష కోట్లు అప్పు మేము చేయలేదు

తెలంగాణ అసెంబ్లీ మంగళవారం వాడివేడిగా సాగింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీ భగ్గుమనడంతో, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనలకు దిగారు. ఈసారి భట్టి విక్రమార్క తనదైన శైలిలో విరుచుకు పడడంతో చర్చ లో దుమారం లేచింది. రైతు కూలీల కోసం భూమి లేని వారికి ఏడాదికి రూ. 12 వేలు పథకంను ప్రభుత్వం ప్రవేశపెడు తున్న విషయం తెలిసిందే. ఈ పథకం అమల్లోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ సర్కార్ అంతా సిద్ధం చేస్తోంది. ఈ విషయాన్ని ఖమ్మం పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.



**రూ.52 వేల కోట్లు మాత్రమే అప్పు తీసుకున్నాము**

**గతం ప్రభుత్వం అప్పులకు వడ్డీలు కడుతున్నాం**

**సివిల్ సప్లై బిల్లులు కూడా రూ.62 వేల కోట్లు అప్పు చేసిపెట్టారు**

**ప్రస్తుతం రైతులు పండించిన ప్రతి పంటను కొంటున్నాం**

**సకాలంలో రైతులకు బిల్లులు చెల్లిస్తున్నాం**

**ఉచిత కరెంటు ఇస్తున్నామని డిస్కంలకు కూడా డబ్బులు చెల్లించలేదు**

**శాసనసభలో డిప్యుటీసిఎం భట్టి విక్రమార్క వెల్లడి**

హైదరాబాద్ : మీరు రైతులకే పథకాలు వర్తింప జేస్తున్నారు, రైతు కూలీలకు ఏమి లేవా అనడంతో భట్టి ఖమ్మంలో ఏ మాట చెప్పాల్సి వచ్చింది. అయితే ఇదే విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రివిలేజ్ మోషన్ చేయాలంటూ గగ్గోలు పెట్టారు. ఈ విషయంపై స్పందించిన భట్టి విక్రమార్క మైక్ అందుకొని మాటలకు పదును పెట్టారు. ఏమి మీ భూస్వామ్య రాజ్యం, తట్టుకోలేక పోతున్నారా, రైతులతో పాటు కూలీలకు తాము పథకాలు ప్రవేశ పెడుతున్నామన్నారు. అది కూడా ఓర్వలేక బీఆర్ఎస్ పథకం అమలుకు అడ్డు తగిలేందుకు విశ్వ ప్రయత్నం చేస్తుందన్నారు. అలాగే పదేళ్లు అప్పులు మిగిల్చి, ఇప్పుడు కాంగ్రెస్ సుపరిపాలన అందించడం ఏమాత్రం బీఆర్ఎస్ కు రుచించడం లేదని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2లో

# విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి

ఈ నేపథ్యంలో జీవో 140ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కోసం అప్లై చేసుకునే విద్యార్థులలో ఇంటర్ చదువుకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణ రాష్ట్రంలో చదివిన వారినే స్థానికులుగా పరిగణించేలా ప్రభుత్వం జీవో నెంబర్? 33ను జారీ చేసింది. దీనిపై కొందరు బాధితులు అప్పుడే హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ధర్మాసనం స్థానికతకు సంబంధించిన రూల్స్? అండ్? రెగ్యులేషన్స్?ను కొత్తగా రూపొందించాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో అత్యున్నత ధర్మాసనమైన సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు గతంలో జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియకు అనుమతించింది. కోర్టులో పిటిషన్? వేసిన 135 మంది వైద్య విద్యార్థులకు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను కూడా పరిగణనలోకి తీసుకోవాలంది. సుప్రీంకోర్టు తీర్పుపై ప్రభుత్వం న్యాయశాఖ సమీక్ష చేసింది. న్యాయస్థానం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యార్థులను కౌన్సెలింగ్‌కు అనుమతించింది. కోర్టును ఆశ్రయించిన 135 మంది విద్యార్థుల మెరిట్ జాబితాను ప్రత్యేకంగా మరోసారి విడుదల చేసింది. తెలంగాణలో ప్రస్తుతం 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 4,090 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. వాటిలో 15 శాతం సీట్లు ఆలిండియా కోటా కింద భర్తీ అవుతున్నాయి. మిగిలిన సీట్లు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకే కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంటాయి. వీటికి అదనంగా ప్రైవేటు కళాశాలల్లో మరో 4,810 సీట్లు ఉన్నాయి. వీటిలో సగం కన్వీనర్ కోటా కింద భర్తీ అవుతాయి. మిగిలినవి బీ, సీ కేటగిరీ సీట్లుగా అందుబాటులో ఉన్నాయి.

# రూ.లక్ష కోట్లు అప్పు మేము చేయలేదు

అసెంబ్లీ రూల్స్ బుక్ పై భట్టి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ రూల్స్ బుక్ ను ఇష్టారీతిన మార్చిందని, ఆ రూల్స్ ఇప్పటికీ అమలవుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో ప్లకార్డులు ప్రదర్శించరాదని రూల్స్ మార్చారని, కానీ ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ రూల్స్ పాటించడం లేదన్నారు. నాడు మీ స్వార్థం కోసం ఎన్ని మార్పులైనా చేస్తారు, నేడు ప్రభుత్వం మారితే అవి పాటించరా అంటూ భట్టి ప్రశ్నించారు.

# ఎన్‌టీఏ 2025 పరీక్షల్లో అనేక విప్లవాత్మక మార్పులు

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని కూడా 2025లో పూర్తిగా ప్రక్షాళన చేస్తామని చెప్పారు. కొత్తగా 10 పోస్టులు సృష్టిస్తామని తెలిపారు. "ఎన్‌టీఏ కేవలం ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంట్రన్ పరీక్షల నిర్వహణకే పరిమితం అవుతుంది. వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షలు నిర్వహించబోదు. కామన్ యూనివర్శిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ)-యూజీని ఏడాదికి ఒకసారి నిర్వహిస్తాం. జీరో ఎర్రర్ టెస్టింగ్ ఉందని నిర్ధరించడానికి ఎన్‌టీఏ పనితీరులో అనేక మార్పులు ఉంటాయి" అని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యానించారు. ఈ ఏడాది నీట్ పరీక్ష పేపర్ లీక్ అవ్వడం, ఇతర అవాంతరాల కారణంగా పలు పరీక్షలు రద్దవ్వడం వల్ల ఎన్‌టీఏను పూర్తిగా ప్రక్షాళన చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ఉన్నత స్థాయి ప్యానెల్ సిఫార్సు మేరకు తాజాగా సంస్కరణలు తీసుకొచ్చింది. ఎన్‌టీఏను కేవలం ప్రవేశ పరీక్షల నిర్వహణకే పరిమితం చేసింది.

# మద్యం అమ్మకాలతో రూ.20వేల కోట్ల ఆదాయం

రాష్ట్రంలో బెల్ట్ షాపులకు సంబంధించి ఎలాంటి ప్రస్తావన లేదని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అక్రమ మద్యం విక్రయాలను కట్టడి చేస్తున్నామని, ఎక్సైజ్ చట్టాల ప్రకారం ఎప్పటికప్పుడు అనధికారిక మద్యం విక్రయా లపై కేసులు నమోదు చేస్తున్నామని సభలో ప్రకటించింది. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు నాటికి అనధికారిక విక్రయాలపై 6,915 కేసులు నమోదు చేశామని వివరించారు. ఈ కేసుల్లో 6,728 మందిని అరెస్టు చేయడంతో పాటు 74,425 లీటర్ల మద్యం 353 వాహనాలను జప్తు చేసినట్లు వెల్లడించారు. మద్యపాన దుష్ప్రభావాలు, మత్తు పదార్థాల దుర్వినియోగంపై తెలంగాణలో 735 అవగాహన సదస్సులు నిర్వహించారు. అక్టోబర్ 16 నుంచి ఏపీలో ప్రైవేట్ మద్యం దుకాణాలు ప్రారంభం అయ్యాయి. అక్టోబర్ 16 నుంచి డిసెంబర్ 9 వరకు రూ.4,677 కోట్ల వ్యాపారం జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. 55 రోజుల వ్యవధిలో 61.63 లక్షల కేసుల లిక్కర్, 19.33 లక్షల కేసుల బీర్లు విక్రయించినట్టు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. వైసీపీ హయాంలో ప్రభుత్వమే స్వయంగా మద్యం షాపులు నిర్వహించింది. అయితే కూటమి సర్కార్ ఆ విధానానికి స్వస్తి పలికింది. రెండేళ్ల పాటు అమల్లో ఉండే కొత్త మద్యం పాలసీని తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం...ప్రైవేట్ లిక్కర్ షాపులకు టెండర్లు పిలిచి 3,300 లిక్కర్ షాపులు ఏర్పాటు చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా 3,300 లిక్కర్ దుకాణాల టెండర్ల రూపంలో ప్రభుత్వానికి దాదాపు రూ.2,000 కోట్ల ఆదాయం సమకూరింది. అక్టోబర్ 16వ తేదీ నుంచి నూతన మద్యం షాపులు ప్రారంభం అయ్యాయి. అయితే నిబంధనల ప్రకారం షాపులు పాడుకున్న యజమానులకు 20 శాతం కమిషన్ ఇవ్వాలి. అయితే ఇంకా పాత మద్యమే విక్రయిస్తున్నట్లు చెబుతున్న ఎక్సైజ్ శాఖ...కమిషన్ తక్కువగా ఇస్తుంది. ఇప్పటికైనా 20 శాతం కమిషన్ ఇవ్వాలని మద్యం షాపుల యజమానుల నుంచి ఒత్తిడి వస్తుంది. 20 శాతం కమిషన్ ఇవ్వకుంటే నష్టాలు వస్తాయని మద్యం దుకాణాలు యజమానులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, బార్లలో కలిపి అక్టోబర్ 16వ తేదీ నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు రూ.4,677 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. రానున్న రోజుల్లో లిక్కర్ సేల్స్ మరింత పెరిగే అవకాశం ఉంది. క్రిస్టమస్, సంక్రాంతి సీజన్ కావడంచో లిక్కర్ సేల్స్ మరింత పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

# ప్లకార్డులతో నిరసనలు తెలిపిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

## సభను వాయిదా వేసిన గుత్తా సుఖేందర్

హైదరాబాద్ : రైతుల పట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనపై శాసన మండలిలో చర్చకు బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. కానీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. సభ్యుల ఆందోళనల మధ్య రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. లగచర్ల రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఇదేమీ రాజ్యం.. ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇక కౌన్సిల్ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు.. మండలి ఆవరణలో తమ నిరసనను కొనసాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

అయితే.. అసలు సభలో అధికార పక్షానికి బలం లేనప్పుడు.. ఈ బిల్లును తీసుకురావడంలో ఔచిత్యం ఏంటని కాంగ్రెస్ సభ్యులు నిలదీశారు. మొత్తంగా లోక్‌సభలో పెద్ద ఎత్తున దుమారం రేగింది. ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఎన్డీయే మిత్ర పక్షాలు ఈ బిల్లులకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. కానీ ఈ జమిలి బిల్లును కాంగ్రెస్ సహా విపక్షాలు అన్నీ తీవ్రంగా వ్యతిరేకించాయి. పూర్తి స్థాయి చర్చ జరిగేందుకు వీలుగా ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. జమిలి బిల్లును లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవడంపై విపక్ష సభ్యులు ఓటింగ్ కోరారు. ఇందుకు అంగీకరించిన స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ నిర్వహించారు. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటు వేశారు. దీనితో జమిలి ఎన్నికల బిల్లులు ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ ఆమోదం లభించినట్లు అయ్యింది. ఓటింగ్?కు ముందు జమిలి బిల్లుపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. "129వ రాజ్యాంగ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకం. రాజ్యాంగ మౌలిక స్వరూపంపై దాడి చేస్తున్న ఈ బిల్లులను వ్యతిరేకిస్తున్నాం" అని కాంగ్రెస్ సభ్యుడు మనీశ్? తివారీ స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్‌కు విరుద్ధంగా బిల్లులను ప్రవేశపెట్టారని ఆయన మండిపడ్డారు. "రాజ్యాంగ సవరణ బిల్లు దేశ ఎన్నికల ప్రక్రియనే సమూలంగా మార్చివేస్తుందని, దీనిపై చర్చ జరగాలని" ఆర్ఎస్పీ సభ్యుడు ప్రేమచంద్ర పట్టుబట్టారు."ఏకకాల ఎన్నికల బిల్లు ద్వారా రాజ్యాంగ విధ్వంసానికి పాల్పడుతున్నారు" అని సమాజ్‌వాదీ నేత ధర్మేంద్ర యాదవ్ ఆరోపించారు. జమిలి ఎన్నికలు నియంతృత్వానికి దారి తీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. "జమిలి ఎన్నికలంటే రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమే" అని టీఎంసీ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ ఆరోపించారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి వైరస్ లాంటివని విమర్శించారు. కేవలం ఒక వ్యక్తి (మోదీ) కలను నెరవేర్చేందుకే బిల్లు పెట్టారని బెనర్జీ ఆరోపించారు. జమిలి బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు డీఎంకే సభ్యుడు టీఆర్ బాలు చెప్పారు. ఎన్డీయే మిత్రపక్షమైన టీడీపీ జమిలి ఎన్నికల బిల్లుకు మద్దతు తెలిపింది. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బిల్లుకు మద్దతు తెలపగా, విపక్ష సభ్యుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. శివసేన ఉద్దవ్ వర్గం బిల్లును వ్యతిరేకించగా, శిందే వర్గం సభ్యులు మద్దతు తెలిపారు. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్, ఎంఐఎం, సీపీఎం సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఎన్సీపీ ఎస్పీ సభ్యురాలు సుప్రియా శూలే బిల్లును వ్యతిరేకించారు. టీఆర్ బాలు కోరినట్లు బిల్లును జేపీసీకి పంపించి చర్చకు ముగింపు పలకాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సూచించారు. సమాఖ్య స్ఫూర్తికి జమిలి బిల్లు విరుద్ధం కాదని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ చెప్పారు.

# స్పోర్ట్స్ వర్సిటీ బిల్లుకు శాసనసభ ఆమోదం

ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 2024 నవంబర్ వరకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,200 కోట్లు అని భట్టి తెలిపారు. అయితే భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై హరీష్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనేది అవాస్తవమన్నారు. రూ.51 వేల కోట్ల అప్పు చేశామని ఒప్పుకున్నారన్నారు. ఇవాళ మరో రూ.3 వేల కోట్ల అప్పు తీసుకున్నారని.. ఒక్క ఏడాదిలో లక్షా 27వేల కోట్ల అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రూ.4 లక్షల కోట్ల అప్పులు చేశామని చెప్పుకొచ్చారు. గోరంతను కొండత చేసి గ్లోబల్స్ ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని హరీష్ మండిపడ్డారు. ఆదాయాన్ని సమకూర్చడంలో కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉందని.. హామీలను నెరవేర్చడమం పెద్ద సమస్యే కాదని ఎన్నికల ముందు భట్టి విక్రమార్క చెప్పారని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చాక ఏడాది అయింది హామీలు నెరవేర్చమని అడిగితే అప్పుల పేరు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ఏడు లక్షల కోట్లు అని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం అంతా తప్పు అని సభ ద్వారా చెబుతున్నట్లు మాజీ మంత్రి తెలిపారు.అయితే హరీష్ రావు వ్యాఖ్యలపై మంత్రి భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను బీఆర్ఎస్ తప్పువదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. అప్పులపై చర్చ జరగాలనే శ్వేతపత్రం విడుదల చేశామన్నారు. "అప్పులపై చర్చకు మేం సిద్ధం.. బీఆర్ఎస్ సిద్ధమా?" భట్టి సవాల్ విసరగా.. అందుకు మాజీ మంత్రి హరీష్ రావు సై అన్నారు. భట్టి సవాల్‌ను స్వీకరిస్తున్నామని.. అప్పులపై చర్చకు సిద్ధమని హరీష్ రావు ప్రకటించారు. మరోవైపు రేవంత్ ప్రభుత్వంపై తాము ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ అనుమతించాలని సభలో హరీష్ రావు కోరారు. ఇప్పటికిప్పుడు అప్పులపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. సమావేశాలు ముగిసేలోపైనా అప్పులపై చర్చించాలని పట్టుబడ్డారు. ప్రభుత్వం చెప్తున్న అప్పులకు, వాస్తవ అప్పులకు తేడా ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌పై భట్టి మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ సభ్యులా మాపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చేది. బీఏసీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. గడిచిన పదేళ్లు బీఏసీ ఎలా నిర్వహించారో మర్చిపోయారా? గతంలో పాటించిన నిబంధనలే ఇప్పుడూ పాటించాలి కదా ఎవరైనా రూల్స్ బుక్ ప్రకారమే నడవాలి" అని మంత్రి భట్టి వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక విధ్వంసం చేసిన బీఆర్ఎస్ నేతలు నీతులు మాట్లాడడం ఏంటి? అని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు ఉన్నాయని.. ఆ బిల్లులు పెండింగ్‌లో పెట్టింది బీఆర్ఎస్ అని వ్యాఖ్యలు చేశారు. 40 వేల కోట్ల రూపాయలు బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిందని తెలిపారు. ప్రతి గింజా తామే కొంటామని సివిల్ సప్లయ్‌లో 18 వేల కోట్ల బకాయిలు పెట్టారన్నారు. హరీష్ రావుకు ఎప్పుడు నిజాలు మాట్లాడే అలవాటు లేదని.. హరీష్ రావు అబద్ధాలు చెబితే అలవాటులో పొరపాటు అనుకున్నామన్నారు. శాసనసభ వ్యవహారాల మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా అబద్ధాలు మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. " అప్పుల విషయంలో ప్రభుత్వం చాలా క్లారిటీగా ఉంది. చేసిన అప్పులను దాచే పరిస్థితి లేదు. నిజాలు చెప్తే ప్రివిలేజ్ మోషన్ అంటే ఊరుకోవాలా? ప్రతి ఆరు నెలలకు ఒకసారి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మైండ్ పోతుంది. ప్రజలు ఎన్నిసార్లు తిరస్కరించిన వాళ్లలో మార్పు రావడం లేదు. అప్పులు ఆస్తుల విషయంలో చర్చించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. హరీష్ రావు సవాళ్లు స్వీకరిస్తున్నాను చర్చకు నేను రెడీ" అని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల చొక్కాలు, చేతులకు బేడీలతో అసెంబ్లీకి వచ్చారు. లగచర్ల రైతులకు బేడీలు వేసినందుకు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వినూత్నంగా అసెంబ్లీకి వచ్చారు. రైతులకు బేడీలు వేస్తారా అంటూ గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. తెలంగాణ శాసనసభ సమావేశాలు అధికార కాంగ్రెస్ సభ్యులు వర్సెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులుగా కొనసాగుతున్నాయి. వికారాబాద్ జిల్లా లగచర్లలో రైతుల అరెస్ట్ ఘటనపై సభలో చర్చకు బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. చర్చకు బీఆర్ఎస్ ఇచ్చిన పిటిషన్ ను స్పీకర్ ప్రసాద్ కుమార్ తోసిపుచ్చారు. మరోవైపు వాయిదా తీర్మానాల కోసం బీజేపీ, బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేసినా ప్రయోజనం లేకపోయింది. విపక్షాల నిరసనల మధ్య తెలంగాణ అసెంబ్లీ 3 కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులతో పాటు యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లులను రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. విపక్ష సభ్యులు లగచర్లలో రైతుల చేతికి సంకెళ్లు వేయడం దారుణమంటూ విపక్షాలు గగ్గోలు చేస్తుండగా నిరసనల మధ్య మూడు బిల్లులకు ఆమోదం లభించింది. చర్చ జరపకుండా బిల్లులను ఆమోదించడంపై విపక్షాలు నిరసన వ్యక్తం చేశాయి. అనంతరం రాష్ట్రంలో పర్యాటక రంగంలో చేయాల్సిన మార్పులు, నూతన విధానంపై కొంతసేపు చర్చ జరగగా.. తెలంగాణ అసెంబ్లీ బుధవారానికి వాయిదా పడింది. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వచ్చిన బాధలు ఎవరికీ రావద్దని ఏకంగా మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం అసెంబ్లీ లాబీలో మంత్రి సీతక్క ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. అది కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి కావడం గమనార్హం. తెలంగాణ అసెంబ్లీ మంగళవారం ప్రారంభమైంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఇతర పార్టీల ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చారు. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాత్రం ఇంకా రాలేదని అందరూ అనుకుంటుండగా, కొందరు చేతులకు బేడీలు ధరించి ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం అంటూ నినాదాలు చేస్తూ వస్తున్నారు. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ తరహాలో వస్తుంటే కేటీఆర్, హరీష్ రావులు కూడా అదే తరహాలో వస్తారంటూ.. అందరూ ఎదురుచూపుల్లో ఉండగా, ఆ ఇద్దరు మాత్రం సాఫీగా వచ్చారు. అంతేకాదు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ బ్లాక్ షర్ట్స్ ధరించి రావడం విశేషం. ఈ విషయంపై మీడియా కూడా అంతగా దృష్టి సారించని సమయంలో మంత్రి సీతక్క అసెంబ్లీ లాబీ వద్దకు వచ్చారు. సీతక్క మాట్లాడుతూ.. కేటీఆర్, హరీష్ రావులు తమ చేతులకు బేడీలు వేసుకోకుండా, కేవలం ఆ పార్టీ ఎమ్మెల్యేలకు బేడీలు వేయించి నిరసన వ్యక్తం చేయడం చూసి ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. ఈ వ్యవహారంతోనే కేటీఆర్, హరీష్ రావుల దొరతనం మరోసారి బయటపడిందన్నారు. నిరసన వ్యక్తం చేయడంలోనూ బీఆర్ఎస్ నేతలో సమానత్వం లేదని, తమ దురహంకారాన్ని కేటీఆర్, హరీష్ లు బయట పెట్టారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కనీసం 10 సార్లు బేడీలు వేశారని, అప్పుడు అధికారుల మీద చర్యలు లేవన్నారు. ప్రస్తుతం రైతుకు బేడీలు వేసిన అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసి చర్యలు కూడా తీసుకున్నారన్నారు. ఆమాత్రం కూడా తెలియకుండా బీఆర్ఎస్ ఉనికిని కాపాడుకునేందుకు తెగ తాపత్రయ పడుతుందంటూ మంత్రి సీతక్క అన్నారు. ఇలా మంత్రి సీతక్క చెప్పగానే, మీడియా లాబీలోని ప్రతినిధులు ఔను నిజమే కదా, మనం గమనించలేక పోయామేనంటూ చర్చించుకోవడం విశేషం. మొత్తం మీద సీతక్క చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

# తెలంగాణలో అధికంగా చలి తీవ్రత

తెలంగాణలో మరో రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలోని ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో...ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పలు ప్రాంతాల్లో కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. అల్పపీడనం రానున్న 2 రోజుల్లో మరింత బలపడి పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉదయం వేళల్లో పొగమంచు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల ఈశాన్య దిశలో చలిగాలులు గంటకు 2-6 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ లో ఇవాళ గరిష్ఠ ఉష్ణోగ్రత 29.6 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 11.9 డిగ్రీల సెల్సియస్ నమోదు అయినట్లు వాతావరణ అధికారులు తెలిపారు. గాలిలో తేమ 65 శాతంగా పేర్కొన్నారు. తెలంగాణలో చలి తీవ్రత అధికంగా ఉంది. ఆదిలాబాద్ లో కనిష్ఠంగా 6.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయిందని వాతావరణ కేంద్రం తెలిపింది. పటాన్ చెరులో 7 డిగ్రీలు, మెదక్ లో 7.5, రాజేంద్ర నగర్ లో 8.5 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వాతావరణ శాఖ తెలిపింది. అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. అల్పపీడనం రానున్న రెండు రోజులలో బలపడి పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశముందని తెలిపింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయలో సోమవారం 3.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. జి మాడుగులలో 4.1 డిగ్రీలు, డుంబ్రిగూడలో 7.3 డిగ్రీలు, చింతపల్లి, ముంచంగిపుట్టులో 8.1డిగ్రీలు, హుకుంపేటలో 8.8 డిగ్రీలు, పెదబయలులో 9.0, అనంతగిరిలో 9.4, కళింగపట్నంలో 13.2 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఏడాది తొలిసారి సోమవారం ఏజెన్సీలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి తీవ్రతకు గిరిజనులు వణుకుతున్నారు. పగటి పూట కూడా వాహనాలను లైట్లు వేసుకుని ప్రయాణించాల్సి వస్తోంది. అల్పపీడనం ప్రభావంతో బుధవారం నుంచి చలి స్వల్పంగా తగ్గుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఏజెన్సీ ప్రాంతాలలో చలి వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతున్నాయి. అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని 16 ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలలోపే నమోదయ్యాయి. అరకులో 3.8, డుంబ్రిగుడలో 6, గూడెం కొత్తవీధిలో 7.9. హుకుంపేటలో 7.8 డిగ్రీలు నమోదయ్యాయి. పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, కర్నూలు, శ్రీసత్యసాయి, అనకాపల్లి, అనంతపురం, నంద్యాల, చిత్తూరు, ఎన్టీఆర్, ప్రకాశం, పల్నాడు, అన్నమయ్య, ఏలూరు. జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకంటే తగ్గాయి. తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, చత్తీస్ గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని అన్ని జిల్లాల్లో మంగళ వారం చలి తీవ్రత కొనసాగుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. బంగాళఖాతంలో అల్పపీడన ప్రభావంతో మూడు రోజుల తర్వాత వాతావరణం కొంత మార్పు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

భావ్‌నగర్ నుంచి మహువ వైపు వెళ్తున్న బస్సు.. డంపర్ ట్రక్కును వెనుకనుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. సుమారు 10 మంది గాయపడినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హర్షద్ పటేల్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# ప్రతి రోగికి సేవ చేయడమే లక్ష్యం కావాలి

మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలి. ఎయిమ్స్ మొదటి బ్యాచ్ గా మీరందరూ గుర్తుంటారు. దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలి. పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలి. ప్రతీరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలి. యోగాసనాలు, ప్రాణాయామాలు.. ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడతాయి. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలని అన్నారు. 'మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ తో అందరికీ ఉపయోగపడే సేవలు వైద్యులు అందించాలి. ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయం. ప్రపంచ పటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివి. ప్రతి రోగికీ సేవలందించాలన్నారు. ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నా. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఎయిమ్స్ మంగళగిరికి 10 ఎకరాల భూమి ఇస్తాము. దేశంలో ఏ ఎయిమ్స్ కు కూడా ఇలాంటి భూమి లేదు. అమరావతి భారతదేశపు భవిష్యత్ సిటీ. మంగళగిరి ఎయిమ్స్ భారతదేశంలోనే నంబర్ 1 అవుతుందని నా నమ్మకం. 960 బెడ్లతో, రూ.1618 కోట్లు ఖర్చుతో సిద్ధమైన ఆసుపత్రి.. మంగళగిరి ఎయిమ్స్ సొంతం' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ద్రౌపది ముర్మును ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఒక ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చి రాష్ట్రపతి కావడం ఆవిడ సాధించిన విజయంగా ఆయన పేర్కొన్నారు. కష్టపడితే ఈ ప్రపంచంలో సాధించలేనిది ఏదీలేదు అనడానికి ఆమె జీవితం ఒక ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రకమంలో పాల్గొన్న విద్యార్థులను చూసి.. 'అవకాశం ఉంటే నాకు ఇక్కడ చదువుకోవాలని ఉంది' అంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో ఎయిమ్స్ మంగళగిరికి ఎలాంటి మౌలిక సదుపాయాల లోటు ఉండనివ్వం. కొలనుకొండ లో రీసెర్చ్ సెంటర్, ఐఐటీతో అనుసంధానించాలనుకుంటున్నామన్నారు. మెడికల్ అనేది ఇప్పుడు మెడ్ టెక్ గా మారిపోయిందని చంద్రబాబు అన్నారు. అంతకుముందు మంగళగిరి ఎయిమ్స్‌లో నిర్వహించనున్న స్నాతకోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేశారు. విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్టుకు విచ్చేసిన రాష్ట్రపతికి కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు.

# హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులుంటే సరే

తీసుకున్న, నిర్మించుకున్న ఇళ్లను కూల్చబోము అంటూ మరోసారి స్పష్టత ఇచ్చారు. జూలై తర్వాత నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇళ్లపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చెరువు చుట్టు పక్క ప్రక్కల ప్రాంతాల్లో నిర్మాణ వ్యర్థాలు డంప్ చేయకూడదని అంటూ హెచ్చరించారు. మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైదరాబాద్ కూకట్‌పల్లిలో కాముని చెరువు, మైసమ్మ చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాముని చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏర్పడిన తర్వాత జరిగిన అక్రమ నిర్మాణాలను మాత్రమే తొలగిస్తామన్నారు. 2024 జూలై నాటికే అక్కడ నివాసాలు వుంటే వాటి జోలికి హైడ్రా వెళ్లదని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ నిబంధన వాణిజ్య సముదాయాలకు వర్తించదన్నారు. ప్రభుత్వ విభాగాల అనుమతులున్న నిర్మాణాల జోలికి కూడా హైడ్రా వెళ్లదంటూ క్లారిటీ ఇచ్చారు. కాముని చెరువు, మైసమ్మ చెరువు పరిసరాల్లో నివాసితులు చెరువులు కబ్జా కాకుండా చూడాలని స్థానికులకు విజ్ఞప్తి చేసారు. కాగా.. మూసాపేట, ఖైతలాపూర్ పరిధిలోని కాముని చేరువులో నిర్మాణ వ్యర్థాలతోపాటు మట్టిని నింపి కొంతమంది ఆక్రమిస్తున్నారని, చెరువులకు అనుసంధానంగా ఉండే కాలువలు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు రావడంతో హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి.. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కాముని చెరువులో మట్టిపోసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సర్కారు విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణ కోసం పనిచేస్తున్నాం. పేదల జోలికి హైడ్రా మాత్రం రాదు. వాళ్ల ఇళ్లను కూల్చేస్తామనే ప్రచారాలను అస్సలు నమ్మొద్దని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడి కేంద్రాలు మరింత మెరుగ్గా నిర్వహించాలి

• గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని రెగ్యులర్‌గా మానిటర్ చేయాలి • ప్రీ స్కూల్ లో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి • పోషక లోపం గల పిల్లలకు బాలామృతం ప్లస్ సరఫరా చేయాలి • మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, డిసెంబర్-17 ( ది క్రైమ్ న్యూస్ ):** జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ, అనేమియా నివారణ మొదలగు వివరాలను కలెక్టర్ సంక్షేమ అధికారి అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు, అక్కడ గమనించిన పరిస్థితులు మొదలగు వివరాలను కలెక్టర్ సూపర్వైజర్ లను ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,అంగన్ వాడి కేంద్రాల నిర్వహణ మరింత మెరుగు కావాల్సిన అవసరం ఉందని, పిల్లలకు యూనిఫామ్ ఎక్కడా కనపడలేదని, అంగన్ వాడి టీచర్లు సమయపాలన పాటించడం లేదని, కేంద్రాల నిర్వహణ శుభ్రంగా లేదని, ఈ పరిస్థితుల్లో వెంటనే మార్పులు రావాలని కలెక్టర్ సూపర్ వైజర్ లకు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను సకాలంలో ఓపెన్ చేయాలని, పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేయాలని, పిల్లలు శు భ్రంగా ఉండాలని, బురద, చెత్త లో ఆడుకుంటున్నట్లు పిల్లలను గమనిస్తే టీచర్ల నుంచి సూపర్ వైజర్, సిడిపిఓ వరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. సామ్, మామ్ న్యూట్రిషన్ సంబంధించి వాస్తవిక పరిస్థితులు రిపోర్ట్ చేయాలని, ఎంత ఎక్కువ మంది గుర్తిస్తే అంత మంచిదని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటున్నారో లేదా, ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా అనే అంశం పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గర్భిణీ మహిళలకు సంబంధించి ప్రతి అంశాన్ని ట్రాక్ చేసుకునేలా అంగన్వాడీ



కేంద్రాల వద్ద వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, చెక్ అప్ సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, అంగన్ వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా పరీక్షించాలని, పిల్లలకు యూనిఫామ్ సరిగ్గా ఉండాలని, ప్రతి సూపర్ వైజర్ పరిధిలో ఉన్న అంగన్ వాడి కేంద్రాల సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించాలని, అనవసరమైన ధర్నాలకు ఆస్కారం ఇవ్వవద్దని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను 100% మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. అంగన్ వాడి కేంద్రాలలో గుడ్లు, బాలామృతం ప్లస్ కు ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలన్నారు. పోషణ లోపంతో ఎత్తు తక్కువ, బరువు తక్కువ గల పిల్లలను గుర్తించాలని, వారి కోసం నిర్దేశించిన సూపర్వైజడ్ సప్లిమెంట్ ఫీడింగ్ ప్రోగ్రాం సంబంధించిన వీడియోలు



గ్రూపులలో షేర్ చేస్తూ, ఆ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. సంక్రాంతి నాటికి జిల్లాలో అనాథ శరణాయాలకు, అనాథ పిల్లలకు సంబంధించిన సంపూర్ణ వివరాలను సేకరించి నివేదిక అందించాలని కలెక్టర్ అన్నారు. ఆర్.బి.ఎస్.కే వైద్యుల వచ్చి వైద్య పరీక్షలు నిర్వసిస్తున్నారా, పిల్లలకు



ఎవరికైనా గుండె సంబంధిత జబ్బులు మొదలగు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని పిల్లలకు మెరుగైన వైద్యం తక్షణం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న సఖి కేంద్రం భవనాన్ని కలెక్టర్ సందర్శించి పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసి , జనవరి 1 నూతన సంవత్సరంలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఈఈ పంచాయతీ రాజ్ ను కలెక్టర్ ఆదేశించారు.ఎస్సీ రెసిడెన్షియల్ హాస్టల్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను పరిశీలించారు. సుల్తానాబాద్ లో నిర్మాణం అవుతున్న వృథాశ్రమం, బాలల సదనం పనులు పరిశీలించి, త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు - వెయ్యి గొంతుల కవాతు

- కళానాయకుల కవాతును విజయవంతం చేయాలి - ప్రజా గాయకుడు రామంచ భరత్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళానాయకుల కవాతు ను విజయవంతం చేయాలని ప్రజా గాయకుడు రామంచ భరత్ పిలుపునిచ్చారు. ఈ నెల 27 నుంచి జనవరి 27 వరకు కళానాయకుల కవాతులో మాదిగలంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ పోరాడుతున్నారని, వారు చేపట్టనున్న కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని భరత్ కోరారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు వర్గీకరణకు మద్దతు తెలిపారని అన్నారు. ఎస్సీలలో ఉన్న 59 కులాల్లో కేవలం ఒక కులం మాత్రమే వ్యతిరేకంగా ఉందన్నారు. అన్ని ఉద్యమాల్లో రాజకీయ పార్టీల గెలుపు ఓటములలో మాదిగ కళాకారుల పాత్ర ఉందని చెప్పారు. ఎన్నో మంచి చెడులలో ఎందరికో డప్పు కొట్టి పాట పాడామని, ఇప్పుడు మొట్టమొదటిసారిగా తమ హక్కుల సాధన కోసం డప్పులు కొట్టబోతున్నామని పేర్కొన్నారు. కళానాయకుల కవాతు కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించనున్నారని తెలిపారు. ఎమ్మెస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాట్లాడుతూ ఈ కవాతు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, మాదిగ మేధావులు, ఉద్యోగులైన జాతి బిడ్డలను గౌరవించుకుంటూ వారిని సన్మానం చేస్తామని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేస్తానని హామీ ఇవ్వడంతో బలమైన ఆకాంక్షను తెలియజేసేందుకు మొదటిసారి తమ హక్కుల కోసం డప్పు కొట్టబోతున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని మాదిగలు, మాదిగ ఉపకులాల కళానాయకులంతా విధిగా పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుండా థామస్, మహా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు మంథని చందు, నాయకులు అంబాల రాజేందర్, వడ్డేపల్లి బాలన్న, డప్పు కళాబృందాల పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి, మడిపల్లి దశరథం, ఎమ్మెస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నూరి అంజు, ప్రజా గాయకులు ఏట రవన్న, గాజుల రమేష్, గోదావరి కళా సంఘాల జాయింట్ సెక్రెటరీ అగ్గిమల్ల కొమురయ్య, డప్పు కళా సంఘాల నాయకులు, ప్రజా గాయకుడు తూండ్ల రాజయ్య, సిరిసిల్ల శంకర్, బర్ల తిరుపతి, వడ్లకొండ రవి వర్మ, కొండ్ర సునీత, ఏట మమత, పొట్ల రమేష్, మామిడి విష్ణు, అక్కపాక మహేష్, ఏట సంపత్, గడ్డం రామచంద్రం, దూడపాక సతీష్, చిలుముల వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రేవులకుంటకు వెళ్ళే దారి ఆక్రమణకు గురైంది

- సర్వే చేసి దారి ఇప్పించాలి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఓదెల మండల కేంద్రంలో రేవులకుంట చెరువు ప్రాంతంలో వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రైతులకు దారి ఇప్పించాలని అదే గ్రామానికి చెందిన తాటికొండ రమేష్, తాటికొండ కృష్ణమా చారి, తాటికొండ వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవులకుంటకు వెళ్ళే దారి ఆక్రమణకు గురైందని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. దారి విషయంపై ఓదెల తహసీల్దారుకు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. దారి ఆక్రమణ వల్ల రైతులు పంటపొలాలకు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. సర్వేయర్ ద్వారా సర్వే నిర్వహించి సర్వే నెంబరు 943 లో భూములకు వెళ్ళడానికి దారి ఇప్పించాలని కలెక్టరును కోరారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకై అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి 23వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ తాడూరి పుష్పకళా శ్రీమాన్ అన్నారు మంగళవారం పెద్దపల్లి ఎమ్మార్వో సమక్షంలో కళ్యాణ లక్ష్మి చెక్కును లబ్ధిదారులైన లక్ష్మికి అందించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ప్రభుత్వ రంగ బ్యాంకుల తోడ్పడుతో వడ్డీ లేని రుణాలు అందిస్తుందని తెలిపారు. 12 రకాల వ్యాపారాలను ప్రభుత్వం గుర్తించి మహిళా సంఘాలకు అప్పజెప్పాలని ఆలోచనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే విజయ రమణారావు ఉన్నట్లు తెలిపారు. మహిళల సాధికారత విషయంలో ప్రభుత్వం వెనుకంజు వేసే అవకాశం లేదని ఆశాభావం వ్యక్తపరిచారు.

## సీ.సీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి డిసెంబర్ 17 (ది క్రైమ్ న్యూస్):** మౌలిక సదుపాయాల కల్పనలో రాజీలేని కృషి చేస్తున్నట్లు కూకట్పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని గోవింద్ హోటల్ చౌరస్తా వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీ.సీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు, సీ.సీ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా పైప్ లైన్ పనులన్నీ పూర్తయ్యాయి అన్నారు. సీ.సీ రోడ్డు నిర్మాణ పనులు కొంతమేర పూర్తిచేసామని, మిగిలిన సీ.సీ రోడ్డు నిర్మాణాన్ని రానున్న పది రోజులలో పూర్తిచేసి వాహనదారులకు వినియోగంలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. సీ.సీ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు తెలిపారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ట్రక్కును ఢీ కొట్టిన బస్సు.. ఆరుగురు మృతి

**గుజరాత్ (ది క్రైమ్ న్యూస్):** గుజరాత్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భావ్‌నగర్ జిల్లాలోని జాతీయ రహదారిపై డంపర్ ట్రక్కును ఓ ప్రైవేట్ బస్సు బలంగా ఢీ కొట్టింది.ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం 6గంటల సమయంలో ట్రాపాజ్ గ్రామ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. భావ్‌నగర్ నుంచి మహువ వైపు వెళ్తున్న బస్సు..డంపర్ ట్రక్కును వెనుకనుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. సుమారు 10 మంది గాయపడినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హర్షద్ పటేల్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# సంపాదకీయం

## కేటీఆర్ మెడకు ఫార్ములా ఈ-రేస్!

సోమవారం తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసిన తరువాత మంత్రి పొంగులేటి మీడియా చిట్ చాట్ లో ఆసక్తికరమైన వ్యాఖ్య చేశారు. తెలంగాణలో ఏ బాంబు పేలుతుందో త్వరలో కేటీఆర్ కు తెలుస్తుందని అనటం. దీని ద్వారా కేటీఆర్ అరెస్టు తప్పదని చెప్పకనే చెప్పారాయన. మరోవైపు, తనను ఎప్పుడు అరెస్టు చేస్తారా అని ఎదురుచూస్తున్నట్టుగా ఉంది కేటీఆర్ స్పందన. అరెస్టు చేసుకుంటే చేసుకోండి.. జైల్లో యోగా చేసుకుంటా.. తర్వాత వచ్చి పాదయాత్ర చేసుకుంటా అని. ఈ మధ్య కాలంలో జైలుకు వెళ్లిన వారంతా సీఎంలు అవుతున్నారనే సెంటిమెంట్ తనకు కూడా పని చేస్తుందని కేటీఆర్ అనుకుంటున్నారేమో తెలియదు. కానీ, ఆయన అరెస్టుకు దారితీస్తున్న ఫార్ములా ఈ-రేస్ కు సంబంధించిన కేసుతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాలు హాట్ హాట్ గా సాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాడుతుండగా అదే స్థాయిలో అధికార పార్టీ వైపు నుంచి రీసౌండ్ వస్తోంది. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ జరుపుతామని పదే పదే చెబుతున్న కాంగ్రెస్ సర్కార్.. ఆ దిశగానే అడుగులు వేస్తోంది. ఇప్పటికే చాలా విషయాలపై ఏసీబీ విచారణ జరుగుతోంది. ఇందులో ఒకటిగా హైదరాబాద్ ఫార్ములా ఈరేసు కూడా ఒకటి. ఈ వ్యవహారం ఇప్పుడు కేటీఆర్ మెడకు చుట్టుకుంది. ఫార్ములా ఈ కార్ల రేస్ కేసులో కేటీఆర్ ను విచారించేందుకు సర్వం సిద్ధమైంది. ఆయనను ప్రాసిక్యూషన్ చేసేందుకు ఏసీబీకి అనుమతిస్తూ గవర్నర్ ఇచ్చిన లేఖపై సోమవారం కేబినెట్ భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. సీఎం రేవంత్ ఈ సమావేశంలో ఎంక్వైరీపై నిర్ణయం తీసుకు న్నారు. ఆ వెంటనే సీఎస్ శాంతికుమారి.. గవర్నర్ నుంచి వచ్చిన పర్మిషన్ లెటర్ ను ఏసీబీకి అందజేశారు. దీంతో ఒకటి, రెండు రోజుల్లోనే కేటీఆర్?ను ఏసీబీ విచారణకు పిలిచే అవకాశం కనిపిస్తోంది. ఈ కేసులో కేటీఆర్ పాత్రపై పక్కా ఆధారాలను సేకరించిన ఏసీబీ.. ఆయనను ఎంక్వైరీకి పిలవా లని ఇప్పటికే భావించింది. కానీ, కేటీఆర్ ఎమ్మెల్యే కావడంతో విచారణకు అనుమతించాలని ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ అనుమతి కోరింది. న్యాయ సలహా తీసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు ఇటీవలే అనుమతి ఇచ్చారు. తాజాగా అనుమతి లేఖ కూడా అందడంతో కేటీఆర్ ను ఎంక్వైరీకి పిలిచేందుకు ఏసీబీ ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇప్పటికే ఆయన పాత్రకు సంబంధించిన ఆధారాలను సేకరించిన ఏసీబీ అధికారులు.. విచారణ సందర్భంగానే అదుపులోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన సీజన్ 9 ఫార్ములా ఈ కార్ల రేస్తో పాటు నిర్వహించాలని భావించిన సీజన్ 10 ఫార్ములా ఈ-రేస్ కు నాటి రాష్ట్ర కేబినెట్ తో పాటు నాటి సీఎం ఆమోదం లేదు. సీజన్ 9 నిర్వహణకు రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కోసం హెచ్ఎండీఏ రూ.20 కోట్లు ఖర్చు చేసింది. స్టాల్స్, ప్రచారం, సీటింగ్, వీధిదీపాల లాంటి వాటికోసం 'నెక్స్ట్ జెన్ గ్రీన్ కో' అనే ప్రైవేటు సంస్థ రూ.150 కోట్లు ఖర్చు చేసింది. ఇంకో రూ.30 కోట్లను 'హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్' ఖర్చు పెట్టింది. సీజన్? 9లో నాటి రాష్ట్ర ప్రభుత్వం, గ్రీన్ కో (నెక్స్ట్ జెన్), ఫార్ములా ఈ (ఎఫ్ఈఓ) ఉన్నాయి. ఈ సీజన్ లో నాటి రాష్ట్ర ప్రభుత్వం/ హెచ్ఎండీఏ కేవలం ఫెసిలిటేటర్ గానే ఉంది. ఫెసిలిటేటర్ గా ఉన్న ప్రభుత్వ పాత్ర.. కేవలం ఏర్పాట్లకు సహకరించడం మాత్రమే! లాభనష్టాలతో సర్కారుకు ఎలాంటి సంబంధం లేదు. ఫార్ములా ఈ-రేస్ ను ప్రమోట్ చేసిన గ్రీన్ కోకు సీజన్ 9లో చాలా నష్టం వచ్చింది. దీంతో ప్రైవేట్ ప్రమోటర్ గా ఉన్న గ్రీన్ కోను సీజన్ 10 నుంచి తప్పించి ఫార్ములా ఈ(ఎఫ్ఈఓ)తో ఒప్పందం చేసుకున్నారు. ఇక సీజన్ 10కు సంబంధించి ఫార్ములా -ఈ రేస్ అగ్రిమెంట్ కు ముందే అదీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో అక్టోబర్ 2023న రూ.55 కోట్లు హెచ్ఎండీఏ చెల్లించింది. అది కూడా విదేశాల్లో ఉన్న కంపెనీకి ఆర్బీఐతో పాటు ఇతరత్రా ఎలాంటి పర్మిషన్లు లేకుండానే చెల్లింపులు చేశారు. ఏదైనా ప్రైవేట్ ఏజెన్సీ లేదా కంపెనీలతో ఇలాంటి ఈవెంట్లు నిర్వహించేముందు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవాలి. కానీ, సీజన్? 10 విషయంలో ఒప్పందం కంటే ముందే ఫండ్స్ చెల్లించే శారు. నిధులు పంపిన 18 రోజులకు అదీ ఎన్నికల కోడ్ సమయంలో ఒప్పందం చేసుకున్నారు. దీనికి సంబంధించి ఈసీ నుంచి ఎలాంటి పర్మిషన్లు తీసుకోలేదు. ఈ ఒప్పందం వల్ల హెచ్ఎం డీఏ(రాష్ట్ర ప్రభుత్వం) పై రూ.200 కోట్ల భారం పడింది. న్యాయ వివాదాలు వస్తే లండన్ కోర్టులో తేల్చుకోవాలనే నిబంధన ఉంది. ఎఫ్ఈఓ (ఫార్ములా-ఈ) వ్యక్తులెవరూ సెక్రెటేరియెట్ కు రాలేదు. ముఖాముఖి చర్చలు కూడా జరగలేదు. చర్చలన్నీ ఈ-మెయిల్ ద్వారానే జరిగాయి. దీంతో విదేశీ కంపెనీకి వెళ్లిన ప్రభుత్వ సొమ్ము రూ.55 కోట్లను అప్పటి స్పెషల్ సీఎస్ అర్విండ్ కుమార్ చెల్లిం చాలంటూ ప్రస్తుత ప్రభుత్వం ఆయనకు నోటీసులు పంపింది. కాగా, ఈ విషయంలో తన పాత్ర ఏమీ లేదని.. అప్పటి మంత్రి కేటీఆర్ చెప్తేనే చేశానని అర్విండ్ కుమార్ సమాధానం ఇచ్చారు. దీంతో ఈ వ్యవహారంలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఎంక్వైరీ కోసం ఏసీబీకి ఆదేశించింది. మరోవైపు, ఈ కేసు వ్యవహారంపై కేటీఆర్ పలుమార్లు స్పందించిన విషయం తెలిసిందే. ఈ-రేస్కు కోసం ప్రభుత్వం తరపున చేసిన ఖర్చు కేవలం రూ. 40 కోట్లు మాత్రమే అని? కానీ హైదరాబాద్కు వచ్చిన ప్రయోజనం రూ. 700 కోట్లు అని క్లారిటీ ఇచ్చారు. ఇదే విషయాన్ని నీల్సన్ అనే సంస్థ కూడా చెప్పిందని గుర్తు చేశారు. ఫార్ములా ఈ-రేస్, మొబిలిటీ వీక్ అనే కార్యక్రమం ద్వారా దాదాపు రూ. 2,500 కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. ఈ-రేస్ను ప్రభుత్వం తరఫున కార్యక్రమంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను పెంచేందుకు రూ. 55 కోట్లు ఖర్చు చేశామని కూడా చెప్పుకొచ్చారు. ఇందులో అరవింద్ కుమార్ తప్పు ఏం లేదని నేను ఈ మొత్తానికి బాధ్యత తీసుకుంటానని కూడా స్పష్టం చేశారు. పురపాలక శాఖలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పురపాలక శాఖలో ఇంటర్నల్గా డబ్బు అడ్జస్ట్మెంట్ చేసుకోవచ్చని దీనికి కేబినెట్ అప్రూవల్ అవసరం లేదన్నారకు. హెచ్ఎండీఏ స్వతంత్ర బోర్డు అన్న కేటీఆర్ ఈ-రేస్ కారణంగా 49 దేశాల్లో హైదరాబాద్ పేరు తెలిసేలా చేశామన్నారు. ఈ కేసులో ఎలాంటి విచారణకైనా సిద్ధమేనంటూ కామెంట్స్ కూడా చేశారు. ఏదేమైనా ఇవాలో రేపో ..ఎప్పుడైనా కానీ కేటీఆర్ అరెస్టు మాత్రం తప్పదని అర్థమవుతోంది.

# ప్రపంచం మీద డాలర్ పెత్తనం



అంతర్జాతీయ ఆర్థిక, ద్రవ్య వ్యవస్థ ద్వారా అన్ని దేశాలకూ సౌకర్యంగా ఉండే ఒక చెల్లింపుల విధానాన్ని రూపొందించుకుని ఆ ప్రాతిపదికన వాణిజ్యాన్ని కొనసాగించవచ్చని కొంత మంది ఆర్థికవేత్తలు భావిస్తారు. కాని వాస్తవం అందుకు పూర్తి భిన్నం. పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల పెత్తనం మీద ఆధారపడి అంతర్జాతీయ వ్యవస్థ ఏర్పడింది. ఈ ఆర్థిక, ద్రవ్యవ్యవస్థ తిరిగి అదే సామ్రాజ్యవాదానికి అండగా నిలబడుతుంది. ఈ అంతర్జాతీయ వ్యవస్థకు ఇరుసు అమెరికన్ డాలర్. ఐతే, అంతర్జాతీయ వాణిజ్యంలో పాల్గొనే వివిధ దేశాల మధ్య పరస్పరం జరిగే వాణిజ్యానికి ఈ డాలర్ పెత్తనం ప్రతిబంధకంగా ఉంటోంది. ఉదాహరణకు, 1వ దేశానికి 'క' అనే సరుకు అవసరం అనుకోండి. అది 2వ దేశం తయారు చేస్తోంది. ఈ 2వ దేశానికి 'చ' అనే సరుకు అవసరం అను కోండి. దాన్ని 1వ దేశం తయారు చేస్తోంది. అప్పుడు ఈ రెండుదేశాలూ ఆ రెండు సరుకులనూ పరస్పరం మార్పిడి చేసుకోవచ్చు కదా. కాని ప్రస్తుత అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థ ప్రకారం అలా మార్పిడి చేసుకోడానికి వీల్లేదు. ఆ రెండు దేశాల వద్దా తమకు కావలసిన సరుకులను కొనుగోలు చేయడానికి సరిపడా డాలర్ నిల్వలు ఉండాలి. అలా లేకపోతే ఆ రెండు దేశాలూ తమ సరుకులను మార్పిడి చేసుకోలేవు. అంతర్జాతీయ వ్యాపారం యావత్తూ డాలర్ కరెన్సీతోనే సాగుతుంది. ఈ నిబంధన గనుక లేకపోతే చాలా దేశాలు తమ తమ సరుకులను తక్కిన దేశాలతో తేలికగా మార్చు కోవచ్చు. డాలర్ మీద ఆధారపడడం అనేది తగ్గితే అది అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేస్తుంది. విధంగా డాలర్ మీద ఆధారపడటం తగ్గితే అది అమెరికాకు అంగీకారంగా ఉండదు. ప్రపంచమంతా డాలర్ను మారకపు సాధనంగా అంగీకరించడం, డాలర్ రూపంలో నిల్వఉంటే అది బంగారపు నిల్వతో సమానం అన్న అభిప్రాయం ప్రబలంగా ఉండడం అనేది అమెరికాకు చాలా పైచేయిని కల్పిస్తుంది. అమెరికా ఇప్పుడు ఎన్నటికీ తరగని ఒక బంగారపు గని మీద దర్జాగా కూర్చుని వుంది. ఇతర దేశాలనుండి తనకు కావలసిన వనరులను అది కొనుగోలు చేయవచ్చు, సంస్థలనే కొనుగోలు చేయవచ్చు, విదేశాలలో ఎంత కావాలంటే అంత పెట్టుబడి పెట్టవచ్చు. తన విదేశీ వ్యాపారంలో లోటుగనుక ఏర్పడితే దానిని పూడ్చుకోడానికి ఎన్ని డాలర్లు కావాలంటే అన్నింటిని ముద్రించుకోవచ్చు. అలా అపరిమితమైన కొనుగోలు శక్తిని అంతర్జాతీయ వాణిజ్య రంగంలో కలిగివుండడమే కాదు. ఇతర దేశాల మెడలు వంచి అవి తన పెత్తనానికి లోబడి వుండేలా చేయడానికి కూడా డాలర్ పెత్తనం తోడ్పడుతుంది. ఆ యా దేశాల డాలర్ నిల్వలు సాధారణంగా పశ్చిమ దేశాల బ్యాంకుల్లోనే భద్రపరచడం జరుగుతుంది. అందుచేత అమెరికా తనకు నచ్చిన దేశానికి కావలసినంత మేరకు డాలర్ల ప్రవాహాన్ని పంపనూవచ్చు. తనకు నచ్చనప్పుడు ఆ దేశపు బ్యాంక్ అకౌంట్లను స్తంభింపజేసి డాలర్ల కొరతనూ సృష్టించవచ్చు. ఇరాన్ నుండి రష్యా వరకూ అనేక దేశాలు ఈ విధంగా శిక్షలు అనుభవిస్తున్నాయి. ఈ విధంగా వివిధ దేశాల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం ఈ మధ్య కాలంలో మరీ ఎక్కువైంది. దాంతో డాలర్ ప్రమేయంలేని వ్యాపారం కావాలన్న డిమాండ్ ఆ డాలర్ల కొరతను ఎదుర్కొంటున్న దేశాల నుండి పెరుగుతోంది. ప్రస్తుతం దాదాపు మూడోవంతు ప్రపంచ దేశాలు అమెరికా నుండి ఇటువంటి శిక్షలను ఎదుర్కొం టున్నాయి. అయితే ఆ విధంగా శిక్షించడానికి ఐరాస నుండి అమెరికాకు ఎటువంటి అనుమతీ లేదు. దక్షిణాఫ్రికా దేశం జాతి వివక్షతను పాటించిన కాలంలో అంతర్జాతీయ సమాజం ఆదేశాన్ని శిక్షించడానికి ఆమోదం ఇచ్చింది. అటువంటి సందర్భాలేవీ లేకపోయినా అమెరికా తన పెత్తనాన్ని చెలాయిస్తూ తనకు లొంగని దేశాల ఖాతాలను స్తంభింపజేస్తూ వాటిని ఇబ్బందులపాలు చేస్తోంది. వాటిలో మూడవ ప్రపంచ దేశాలు ఎక్కువగా ఉన్నాయి. అమెరికా కన్నెర్రకు గురైన దేశాలు ఇప్పుడు డాలర్ ప్రమేయం లేని అంతర్జాతీయ వాణిజ్యం కావాలని కోరుకుంటున్నాయి. ఇటీవల కజన్లో జరిగిన 'బ్రిక్స్' దేశాల శిఖరాగ్ర సమావేశంలో ఈ ఆకాంక్ష బలంగా వ్యక్తమైంది. పెత్తనం వల్లే ఇటువంటి ఆకాంక్షలు తలెత్తుతున్నాయని అమెరికన్ ప్రభుత్వం సైతం గుర్తించింది. అమెరికన్ ఆర్థిక శాఖ మంత్రి జేనెట్ యె÷-లలెన్ జులైలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ 'అమెరికా ఆంక్షలు ఎన్ని ఎక్కువ దేశాల మీద విధిస్తే అన్ని ఎక్కువ దేశాలు అమెరికన్ డాలర్ ప్రమేయం లేని వ్యాపారం కావాలని కోరుకుం టాయి.' అన్నారు. తన అడుగులకు మడుగులొత్తేలా ఒత్తిడి చేయడానికి అమెరికా ఆంక్షల బెదిరింపును వాడుకుంటోందని యె÷-లలెన్ చెప్పకనే చెప్పారు. అలా బెదిరింపులలకు బలౌతున్న దేశాల సంఖ్య పెరుగుతున్న సంగతినీ అంగీకరించారు. అలా ఏకపక్షంగా ఆంక్షలు విధించడం ద్వారా పెత్తనాన్ని చెలాయిం చేందుకు పూనుకోవడం వలన పరస్పర విరుద్ధ ఫలితాలు వస్తాయి. ఒకటో, రెండో దేశాల మీద ఆంక్షలు విధిస్తే అప్పుడు వాటి ప్రభావమూ గట్టిగా ఉంటుంది, ఆ ఆంక్షలు మొత్తం వ్యవస్థకూ ముప్పు తెచ్చిపెట్టవు. అదే అనేక దేశాల మీద ఆంక్షలు విధిస్తే అప్పుడు మొత్తం వ్యవస్థకే ముప్పు వాటిల్లుతుంది. నయా ఉదారవాద విధానాల ఫలితంగా పేదరికంలోకి దిగజారిపోతున్న దేశాల సంఖ్య పెరుగుతోంది. అందుచేత ఎదురు తిరిగే దేశాల సంఖ్య రానున్న కాలంలో ఇంకా పెరిగే అవకాశా లున్నాయి. వాటి మీద ఆంక్షలూ పెరుగుతాయి. అప్పుడు ఈ డాలర్ పెత్తనమే వద్దనే దేశాల సంఖ్యా పెరుగుతుంది. డాలర్ను అంతర్జాతీయ మారకపు సాధనంగా ఉపయోగించడం వలన అమెరికా దానిని అడ్డం పెట్టుకుని వివిధ దేశాల మెడలు వంచి వాటిపై తన పెత్తనాన్ని చెలాయించడం వల్లనే ఇలా జరుగుతోంది. అందుచేత డాలర్ మారకపు కరెన్సీగా ఉండడం అనేది అంతర్జాతీయ వాణిజ్యంలో అన్ని దేశాలకూ ప్రయోజనకరంగా ఉంటుందని ఉదారవాద ఆర్థికవేత్తలు చెప్తున్నది ఎంత డొల్ల వాదనో స్పష్టంగా తేలుతోంది. డాలర్ ఈ విధంగా పెత్తనం చెలాయించ గలగడానికి ఒక కారణం 1970 దశకంలో అమెరికాకు, చమురు ఉత్పత్తి దేశాలకు నడుమ కుదిరిన ఒప్పందం. ఆ ఒప్పందాన్ని సౌదీ అరేబియా మధ్యవర్తిత్వంతో కుదుర్చుకున్నారు. దాని ప్రకారం అంతర్జాతీయంగా ముడిచమురు ధరలను డాలర్లనో నిర్ణయిస్తారు. ఆ డాలర్లలోనే ఆ చమురు వ్యాపారం సాగుతుంది. చమురుకు ఉన్న ప్రాధాన్యత రీత్యా ఈ ఒప్పందం తర్వాత డాలర్ ప్రాధాన్యత ఒక్కసారి పెరిగింది. ముడి చమురుకు ఇటువంటి ప్రాధాన్యత ఉంది కనుకనే ఇటీవల పశ్చిమ దేశాలు రష్యాపై ఆంక్షలు విధిం చాక వాటి నుండి తట్టుకోడానికి రష్యా తన ముడిచమురు కొనుగోలు చేసేవారు రూబుళ్లలోనే చెల్లింపులు చేయాలని నిబంధన విధించింది. అయితే, 1970 దశకంలో కుదిరిన ఆ ఒప్పందం ఒక్కటే డాలర్ ఆధిపత్యం నేటికీ కొనసాగడానికి కారణం కాబోదు. డాలర్ ప్రమేయం లేకుండా అంతర్జాతీయ వ్యాపారం జరగాలన్న భావననే జేనెట్ యె÷-లలెన్ మొదట్లో తేలికగా కొట్టిపారేశారు. కాని ఇప్పుడు ఆమె ఆ విషయాన్ని సీరియస్గా తీసుకోవలసి వస్తోంది. ఇప్పుడు ట్రంప్ డాలర్ పెత్తనాన్ని కాదనుకుంటున్న దేశాలను బెదిరించడానికి పూనుకుంటున్నాడు. అమెరికాకు ఆ దేశాలు ఎగుమతి చేసే సరుకులపై సుంకాన్ని వందశాతం పెంచుతానంటూ రంకెలు వేస్తున్నాడు. అంటే డాలర్ పెత్తనం ఎలాగైనా కొనసాగడానికి అమెరికన్ సామ్రాజ్యవాదం తన శక్తిని వినియోగిస్తోందన్నమాట. ఇటువంటి బెదిరింపుల ప్రభావం బలంగానే ఉంటుంది. ఎందుకంటే డాలర్ ప్రమేయం లేకుండా వ్యాపారం చేసుకోవడం అనేది ఒక్క పట్టున సాధ్యపడేది కాదు. ఈలోపున అమెరికాకు ఆ దేశాలు చేసే ఎగుమతులు కుదించుకు పోతే అప్పుడు ఆ దేశాల దగ్గరుండే డాలర్ నిల్వలు మరీ వేగంగా హరించుకుపోతాయి. అప్పుడు ఆ దేశాలు మరింతగా ఇబ్బందుల పాలౌతాయి. తమ దేశీయ అవసరాలకు కావలసిన దిగుమతులను అవి డాలర్ ప్రమేయం లేని వ్యాపారం ద్వారా పొందవచ్చు. కాని ఇప్పటికే ఆ దేశాలు ఐ.ఎం.ఎఫ్, లేదా ప్రపంచబ్యాంక్ దగ్గర రుణాలు పొంది వుంటే ఆ రుణాలకు చెల్లించవలసిన వాయిదాలు డాలర్ల రూపంలోనే చెల్లించాలి. ఆ డాలర్ల నిల్వలు హరించుకుపోతే అప్పుడు ఆ దేశాలు రుణ ఎగవేతదారులుగా నిలబడవలసి వస్తుంది. దానివలన కొత్త షరతులను భరించవలసి వస్తుంది. అందుచేత ట్రంప్ ప్రకటిస్తున్న హెచ్చరికలను సీరియస్గానే తీసుకోవాలి. ఉదారవాద ఆర్థికవేత్తలు ఎంతో సౌమ్యంగా చిత్రించే సామ్రాజ్యవాదపు ఆధిపత్య రూపం కాస్తా ఇప్పుడీ ట్రంప్ బెదిరింపులతో పూర్తిగా బయటపడి పోయింది! అయితే ఈ బెదిరింపులను ఎదుర్కొనే దేశాలు డాలర్ పెత్తనం నుండి బయటపడవలసిన అవసరాన్ని మరింతగా గుర్తించడానికే ఈ బెదిరింపులు తోడ్పడతాయి. డాలర్-రహిత అంతర్జాతీయ వ్యాపారం పుంజుకోడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. ఈ సంగతి కజన్ శిఖరాగ్ర సమావేశానికీ తెలుసు. ట్రంప్ బెదిరించగానే భారత దేశంతో సహా పలు దేశాలు తమకు ఈ డాలర్-రహిత వాణిజ్యం పట్ల ఆసక్తి లేదంటూ ప్రకటించాయి. అమెరికా దృష్టిలో బుద్ధిమంతులని పించుకోడానికి ఈ ప్రకటనలు ఉపయోగపడవచ్చు. కాని అమెరికా పెత్తనానికి సవాలు తీవ్రంగానే ఎదురవుతోందన్నది మాత్రం వాస్తవం. తమ దేశాల ఆధిపత్యానికి సవాలు తీవ్రంగా ఎదురవుతోందన్న వాస్తవాన్ని గుర్తించిన పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల ప్రభుత్వాలే కాకుండా ఆ దేశాల్లోని సోషల్ డెమాక్రటిక్ పార్టీలు సైతం ఉక్రెయిన్ విషయంలో గాని, గాజా విషయంలో గాని మరింత ఐక్యంగా వ్యవహరిస్తున్నాయి. అయితే డాలర్కు ప్రత్యామ్నాయంగా ఏ విధమైన అంతర్జాతీయ వ్యవస్థను ఏర్పరచాలన్న విషయం మీద ఇంకా బ్రిక్స్ దేశాల నడుమ ఒక స్పష్టత రాలేదు. ఇలా ఏర్పడే ఆ ప్రత్యామ్నాయ వ్యవస్థ డాలర్కు బదులు మరొక దేశపు కరెన్సీకి ఆధిపత్యాన్ని కట్టబెట్టేదిగా మాత్రం ఉండకూడదు. అలా జరగాలంటే ఇప్పుడు ఏ సూత్రాల ప్రాతిపదికపై అంతర్జాతీయ వాణిజ్యం సాగుతోందో ఆ సూత్రాలే, ఆ నియమాలే మారిపోవాలి. అంతే కాదు. అంతర్జాతీయ వాణిజ్యంలో వాణిజ్యలోటు పెరుగుతున్న దేశాల మీద ఆ లోటును భర్తీ చేసే భారాన్ని మోపే పద్ధతి కూడా మారాలి.


## లగచర్ల ఘటనలపై బీఆర్ఎస్ శ్రేణుల ర్యాష్ట్రవ్యాప్త ఆందోళన

### అన్ని నియోజకవర్గాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు వినతులు

హైదరాబాద్ : లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి నందుకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు అన్ని నియోజకవర్గాల్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అణచివేత వైఖరిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను సీఎం రేవంత్ రెడ్డి కాలరాశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించాలన్నారు. లగచర్ల గిరిజన రైతులపై అక్రమ కేసులు బనాయించి ముఖ్యమంత్రి విలాసవంతమైన టూర్లలో పాల్గొంటున్నారని విమర్శించారు. గిరిజన రైతులకు బెయిల్ రాకుండా కోర్టులో అడ్డుకుంటున్నారని, ఛాతీనొప్పి వచ్చినా చేతులకు బేడీలు వేసి దవాఖానకు తీసుకెళ్లే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసేవరకు బీఆర్ఎస్ నాయకులు వెంటపడి నిలదీస్తామన్నారు.

## గోదాగీత గోవిందం

నిత్యం విశ్వామిత్ర కృత సుప్రభాతంతో నిద్రలేచే తిరుమల వెంకన్న నేటి నుంచి గోదాదేవి పిలుపుతో మేల్కొంటాడు. ధనుర్మాస వేళ గోదాదేవి రాసిన తిరుప్పావు పాశురాలు రోజుకొకటి చొప్పున వింటాడు శ్రీనివాసుడు. అలాగే రోజులో ఒకసారి 30 పాశురాలూ ఆలకిస్తాడు. గోదాగీత గోవిందాన్ని వింటూ గోవిందుడు పరవశిస్తాడు. తిరుమల క్షేత్రంలో మాత్రమే కాదు.. దేశవ్యాప్తంగా ఉన్న వైష్ణవాలయాలలో ఈ ధనుర్మాసంలో తిరుప్పావై మార్మోగుతుంది. సంక్రాంతి వరకు కొనసాగే ఈ సిరినోము ధనుర్మాస వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. శ్రీరంగనాథుణ్ని కొలుస్తూ ధనుర్మాసంలో గోదాదేవి రోజుకొకటి చొప్పున ముప్పయ్ పాశురాలు ప్రస్తుతించింది. వీటిలో మొదటి ఐదు ఉపోద్ఘాతం లాంటివి. తిరుప్పావై ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయి. భగవంతుడికి చేసే అర్చన, నివేదన సహా అన్ని ఉపచారాల్లో ఆడంబరాలు అవసరం లేదని, చిత్తశుద్ధి ఉంటే భగవంతుడు సంతోషిస్తాడని ఈ పాశురాల్లో చెబుతుంది. తర్వాతి పది పాశురాల్లో చెలులతో కలసి, శ్రీరంగనాథుడిని సేవించటానికి గోదాదేవి వెళ్తున్న సన్నివేశాల వివరాలు వర్ణితమై ఉన్నాయి. పక్షుల కిలకిలారావాలు, అప్పుడే వికసిస్తున్న పూలు, దేవాలయంలో వినిపించే చిరుగంటల ధ్వనులు, లేగదూడల 'అంబా'రావాలు, వాటి మెడలో గంటల సవ్వడి మొదలైన మనోహర ప్రకృతి దృశ్యాల వైభవం వీటిలో కనిపిస్తుంది. పదిహేను నుంచి ఇరవ-య్యో పాశురం వరకు గోదాదేవి, చెలులతో కలిసి చేసిన దేవాలయ సందర్శన విశేషాలతో నిండి ఉంటాయి. 'కపట నిద్ర విడిచి, లోకాల్ని కాపాడటానికి మేలుకోవయ్యా' అంటూ రంగనాథుడికి సుప్రభాతం ఈ పాశురాల్లోనే వినిపిస్తుంది. కృష్ణుడి అష్టమహిషుల్లో ఒకరైన నీలాదేవి ప్రార్థన కూడా వీటిలోనే ఉంటుంది. తర్వాతి తొమ్మిది పాశురాలు పూర్తిగా భగవద్విలాసాన్ని ప్రకటిస్తాయి. నిష్కల్మష హృదయంతో తన హృదయాన్ని రంగనాథుడికి అర్పించుకుంటుంది గోదాదేవి. చివరి పాశురం ఫలశ్రుతి. ఎవరైతే ఈ పాశురాలు గానం చేస్తారో, వారికి భగవత్ కృప తప్పకుండా కలుగుతుందని అందులో హామీ ఇస్తుంది. ఈ పాశురాలు గోదాగీతగా ప్రాచుర్యం పొందాయి.



ఆధ్యాత్మికం

# టీబీ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** టీబీ రహిత సమాజం నిర్మాణం ప్రజలందరి బాధ్యత అని కేంద్ర ప్రతినిది డబ్ల్యూహెచ్ఓ డాక్టర్ విష్ణు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నిక్షై శిబిర్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మేరపల్లిలో మంగళవారం సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ విష్ణు మాట్లాడుతూ దేశంలో టీబీని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు కేంద్రప్రభుత్వం తెలంగాణలో 9 జిల్లాల్లో పైలట్ కార్యక్రమం కింద నిక్షై శిబిర్ 100 రోజుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద పెద్దపల్లి జిల్లాలో మేరపల్లిలో అనుమానితులను పరీక్షించారు. టీబీ లక్షణాలు గుర్తిస్తే నేరుగా వాహనాల్లో వారిని ఆసుపత్రికి తరలించి మరిన్ని వైద్య పరీక్షల అనంతరం అవసరమున్న వారికి మందులు పంపిణీ చేస్తామన్నారు. ఒక ప్రాంతంలో కొంతమంది ఉంటే నేరుగా మొబైల్ వాహనం ద్వారా అక్కడే పరీక్షలు చేసే వెసులుబాటు ఉందన్నారు. టీబీ నియంత్రణ, నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కెవి. సుధాకర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, టీబీ యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు డి. తిరుపతి, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ సౌమ్య, లక్ష్మి, జోష్న, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికులను ఉమ్మడి జిల్లా నుండి వారి ప్రాంతాలకు తరలించాలి

## - రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్...



**కరీంనగర్ టౌన్, డిసెంబర్17(ది క్రైమ్ న్యూస్):** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వలస కార్మికుల పేరుతో ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులను ఇక్కడికి ,బడ వ్యాపారులు తీసుకుని వస్తున్నారు. వారి తోటి అతి తక్కువ రేటుతో పని చేయించుకొని వారిని రోడ్డుపైన వదిలి వేస్తున్నారు. వలస కార్మికులు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన తర్వాత విచ్చలవిడిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తాగుడుకు బానిసై చిన్న చిన్న పనులు చేసుకుంటూ ఇక్కడ ఉన్నా స్థానిక కార్మికులకు శత్రువులుగా మారారు.అక్రమంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులు చొరబడుతూ ఇక్కడ ఉన్న స్థానిక కార్మికులకు, మహిళ కార్మికులను, ఇబ్బందులకు గురిచేస్తున్న సందర్భాలు చాలా ఉన్నాయి, స్థానిక కార్మికులకు పనులు దొరకకుండా తక్కువ రేట్ లో పనిచేస్తూ ఇష్టానిరీతంగా ఉంటూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు స్థానిక కార్మికులకు, ఇబ్బందిగా మారిన వలస కార్మికులను, జిల్లా ప్రభుత్వ వెంటనే గుర్తించి వారిని వారి యొక్క జిల్లాలకు రాష్ట్రాలకు పంపించాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాజ్ డిమాండ్ చేశారు. లేనియెడల కార్మికులమందరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి కార్మిక ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు.వెంటనే ఉమ్మడి జిల్లా ఉన్నంత కార్మిక అధికారులు. వలస వచ్చిన కార్మికులను గురించి, గుర్తించాల్సిన అవసరం ఉందని వారిని ఉమ్మడి జిల్లా నుండి వారి ప్రాంతాలకు పంపించాలని తెలంగాణ లేబర్ యూనియన్ డిమాండ్ చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ఒక ప్రకటనలో అన్నారు.

# రైతుల భూములు సిమెంట్ కంపనీ పాలు, కంపెనీలో మంత్రి తమ్మునికి వాటాలు

- ఎస్సీ, ఎస్టీల భూములు అన్యాక్రాంతం - 2008లో మంత్రి అనుచరుల పేరిట దొంగ పట్టాలు
- ఈ నెల 10న దక్కన్ సిమెంట్ కంపనీకి బదలాయింపు - బదులుగా శ్రీనుబాబుకు సిమెంట్ కంపనీలో 50 శాతం వాటా
- ఇప్పటికే 200 ఎకరాల దాకా ధారాదత్తం - మరో 100 ఎకరాలు రిజిష్ట్రేషన్ చేయడానికి ప్రయత్నం
- బాధిత రైతులకు తిరిగి రిజిష్ట్రేషన్ చేసే వరకు పోరాడుతం - పలిమెల మరో లగచర్లగా మారుతుందని హెచ్చరిక
- మాజీ ఎమ్మెల్యే, మంథని బీఆర్ఎస్ ఇంచార్జ్ పుట్ట మధూకర్





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 17:** మంత్రి శ్రీధర్‌బాబు తన తమ్ముడు శ్రీనుబాబుకు దక్కన్ సిమెంట్ కంపనీలో వాటాల కోసం మారుమూల పలిమెల రైతుల భూములను అన్యాక్రాంతం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంగళవారం పలిమెల మండలంలోని బాధిత రైతుల భూములను సందర్శించిన ఆయన ఆక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత రైతులతో కలిసి మాట్లాడారు. పలిమెల మండలంలోని బోడాయిగూడెం, పంకెన, పలిమెలకు సంబంధించిన సుమారు 300 మంది రైతులు తాత తండ్రుల నుండి కాస్తులో ఉండి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న భూములు శ్రీధర్‌బాబు అనుచరులైన వనం రాంచందర్‌రావు, చొప్పరి సదానందం, రొడ్డ బాపు, బండారి సదానందం, బొల్లెపల్లి వెంకటస్వామిగౌడ్, తాటి గోపాల్‌గౌడ్, పులి రాజేశం, తుల్సెగారి తిరుపతి పటేల్, పున్నం మధూకర్‌రెడ్డి, చల్ల జక్కిరెడ్డితో పాటు మరికొంత మంది పేరిట 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీధర్‌బాబు విప్‌గా ఉన్న సమయంలో 300 ఎకరాల వరకు మహ్మద్ కమాలుద్దీన్ అనే వ్యక్తి ద్వారా మంథని రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు గెలిచి పరిశ్రమల మంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత తన అనుచరుల పేరిట ఉన్న భూములను సుమారు 200 ఎకరాల వరకు ఈ నెల 10వ తేదీన దక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కంపనీ పేరు మీదకు మార్పించారు. ప్రతిగా దక్కన్ సిమెంట్ కంపనీలో ఆయన సోదరుడు శ్రీనుబాబుకు 50 శాతం వాటా ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. తన తమ్మునికి సిమెంట్ కంపనీలో వాటా కోసం ఎస్సీ, ఎస్టీ రైతుల భూములను లాగేసుకోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బాధిత రైతులను పోలీసులతో బెదిరించి సదరు భూములను సిమెంట్ కంపనీకి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, సిమెంట్ కంపనీ పేరిట రిజిస్ట్రేషన్ చేసిన భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే పలిమెల మరో లగచర్ల అవుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పరిశ్రమల మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాడని ప్రజలు ఆశిస్తే ఈయన మాత్రం ఉన్న భూములకు ఎసరు పెట్టాడని విమర్శించారు. ఒక్క వ్యక్తి 2008లో 300 ఎకరాలు ఎలా రిజిస్ట్రేషన్ చేశాడని, అసలు ఆ భూములకు కమాలుద్దీన్ వారసుడకే కాదని మంత్రి శ్రీధర్‌బాబే విప్‌గా ఉన్న సమయంలో అధికార దుర్వినియోగం ద్వారా సాగు చేసుకుంటున్న రైతులకు చెందాల్సిన సీలింగ్ భూములను తన అనుచరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడని, ఇప్పుడు మంత్రిగా తన అనుచరుల పేరిట ఉన్న భూములను దక్కన్ సిమెంట్ కంపనీకి బదలాయించి బదులుగా తన తమ్మునికి వాటాలు దక్కించుకున్నాడని తెలిపారు. ఇప్పటికైనా మంథని ప్రాంత ప్రజలు మేల్కొని శ్రీధర్‌బాబు నక్క వినయాలను గుర్తించాలని కోరారు. రైతుల పొలాల్లోకి ఎవరినీ అడగు పెట్టనిచ్చేది లేదని, భేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పి శ్రీధర్‌బాబే తిరిగి రైతులకు భూమిని బదలాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేసి మరో భూపోరాటం సాగించక తప్పదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో పలిమెల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, కాటారం, మహదేవ్‌పూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, లింగపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి, నాయకులు అంకరి ప్రకాష్, నరివెద్ది శ్రీనివాస్, రాకేష్, కుమ్మరి సారయ్య, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# చెంజర్లలో "ఆరోగ్య మహిళ" టీబీ పై అవగాహన కార్యక్రమం



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం చెంజర్లలో ప్రతీ మహిళా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆరోగ్య మహిళ" కార్యక్రమంతో పాటు టీబి వ్యాధి నివారణ అధికారి వైద్యులు రవీందర్ ఆధ్వర్యంలో టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వైద్యులు రవీందర్ మాట్లాడుతూ.....టిబి నిర్ధారణకై పరిక్షలు చేయించుకుని వ్యాధి ఉన్నవారు వైద్యుల సూచన మేరకు మందులు వాడి వ్యాధిని నివారించుకోవాలని అలాగే అనారోగ్య సమస్యలు గల మహిళలు మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.కార్యక్రమానికి వచ్చిన గ్రామస్తులకు వైద్య సిబ్బంది వ్యాధి నిర్ధారణకై రక్త పరిక్షలు చేసి నామునాలను సేకరించి సాదారణంగా ఉన్న వారికి మందులు ఇచ్చి వ్యాధి అనుమానిత లక్షణాలు గల వారిని జిల్లా ప్రదాన ప్రభుత్వాసుపత్రికి సిఫార్సు చేశారు. కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సౌమ్య,మండల వైద్యాధికారి మహమ్మద్ సల్మాన్, సిహెచ్ఓ రాజు నాయక్, చెంజర్ల పల్లె దవాఖాన వైద్యురాళు ్ళ సుఖదా,మైథిలీ,సూపర్వైజర్లు జుబీర్, సరోజన ఎస్ టి ఎస్ సదయ్య, ఏఎన్ఎంలు ఇందిరా, యాదవా, పావని చెంజర్ల ఆశాలు మంజుల, కనకతార, శ్రీలత పాల్గొన్నారు.

# సంవత్సరకాలం గడిచిన హామీల అమలు కావడం లేదు

- నిరసన దీక్షను జయప్రదం చేయండి
- బూడిద గణేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 17:** మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రేపు ఉదయం మున్సిపల్ కార్యాలయం ముందు ఒక్కరోజు నిరసన దీక్ష చేపడుతున్నామని సిఐటియు జిల్లాకమిటీ సభ్యులు బూడిద గణేష్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్మికులతో కలిసి మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలుచేసి కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిందని సంవత్సరకాలం గడిచిన హామీల అమలు కావడం లేదని స్థానిక మున్సిపాలిటీలో గత నాలుగు సంవత్సరాల సబ్బులు నూనెలు చెప్పులు దుస్తుల కుట్టుకూలీ డబ్బులు ఇవ్వలేదని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెంచిన వెయ్యి రూపాయల వేతనం అమలు చేయడం లేదని ఎన్.ఎం.ఆర్ కార్మికులం కాంట్రాక్ట్ కార్మికుల లిస్టులో విలీనం చేయాలని ఇంకా ఇతర సమస్యల పరిష్కారం కొరకు రేపు అనగా 18న మున్సిపల్ కార్యాలయం ముందు ఒకరోజు నిరసన దీక్ష చేపడుతున్నామని ఈ నిరసన దీక్షలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మున్సిపల్ కార్మిక నాయకులు చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, ఎడ్లపల్లి రాజయ్య, పోచమ్మ, భాగ్య, సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు లక్షల ప్రమాద బీమా చెక్కు పంపిణి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) డిసెంబర్ 17:** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన మృతుడు భూంపల్లి బాలకృష్ణ కుటుంబానికి 5 లక్షల రూపాయల స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ వారు చెక్ ను సేల్స్ మేనేజర్ మాపోలు అరుణామోహన్ గౌడ్ మంగళవారం అందజేశారు.గత ఎనిమిది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గుండారం గ్రామానికి చెందిన బొంపల్లి బాలకృష్ణ మృతి చెందాడు. దీంతో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ వారు ఆయన సతీమణి రజితకు 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. కాగా బాలకృష్ణ రెండు సంవత్సరాల క్రితం స్టార్ ఇన్సూరెన్స్ లో పాలసీ చేశాడు. దీంతో ఎనిమిది నెలల క్రితం మృతి చెందడంతో అతని కుటుంబానికి స్టార్ ఇన్సూరెన్స్ వారు 5 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ మాపోలు అరుణమోహన్ గౌడ్, సీనియర్ అడ్వైజర్ కొండి రమణ, వేముల శంకర్, మేకల తిరుపతి, వేముల సతీష్ లు పాల్గొన్నారు. ఇన్సూరెన్స్ తో కుటుంబాలకు కూడా లాభం చేకూరుతుందని మాపోలు అరుణ మోహన్ గౌడ్ తెలిపారు.

## ఈ నెల 19న కాంగ్రెస్ ఎంపీలతో రాహుల్‌గాంధీ భేటీ..

**(ది క్రైమ్ న్యూస్):** లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఈ నెల 19న తమ పార్టీ ఎంపీలతో భేటీ కానున్నారు. పార్లమెంట్ హౌస్ అన్నెక్సేలో ఈ భేటీ జరగనుంది. వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు, రైతులకు కనీస మద్దతు ధర, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం తదితర అంశాలపై పార్లమెంటులో అనుసరించాల్సిన విధానంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతున్నది. గౌతమ్ అదానీ అంశం, రైతులకు కనీస మద్దతు ధర తదితర అంశాలపై చర్చకు విపక్షాలు పట్టుబట్టడంతో సభలు వాయిదాపడుతూ వచ్చాయి. చివరకు ఈ నెల 13, 14 తేదీల్లో లోక్‌సభలో, ఈ నెల 16, 17 తేదీల్లో రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ జరిగింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళు ్ల పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ ఉభయసభల్లో రాజ్యాంగంపై చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఉభయసభల్లో వాడీవేడి చర్చ జరిగింది. దేశంలో కోసం ఇంతవరకు ఏమీ చేయని బీజేపీ మాకు రాజ్యాంగం గురించి పాఠాలు చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ క్రమంలో ఈ నెల 19న రాహుల్‌గాంధీ కాంగ్రెస్ ఎంపీలతో భేటీ కానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యాంగంపై చర్చ జరిగిన రెండు రోజులు మినహా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఇంతవరకు ఉభయసభలు సజావుగా సాగలేదు. ఇకముందైనా సభాకార్యకలాపాలు సజావుగా సాగుతాయా లేదా..? అనేది అనుమానంగా ఉన్నది.

# బడ్జెట్ సమావేశాల్లోనే ఆశా వర్కర్లకు 18 వేల రూపాయలు ప్రకటించాలి

## • తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బస్సుజాత మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చేరుకోగా స్థానిక ఐటిఐ గ్రౌండ్ నుంచి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో బస్సు జాత కు నాయకత్వం వహిస్తున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్డ్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చిన విధంగా వచ్చే తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో నిర్ణయించాలని ఆశలకు పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని అధిక పని భారాన్ని తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 19 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లను గత బి ఆర్ఎస్ ప్రభుత్వం వారి హక్కులను కాల రాసిందని వెట్టి చాకిరి చేయించుకున్నదని సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. సంవత్సరం గడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలపై స్పందించక పోవడంతోనే ఈ బస్సు జాత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశాలు ఆదరించా రాని వారిని పట్టించుకోకపోతే మరోసారి సమ్మెకు సిద్ధమవు తామని హెచ్చరించారు. జిల్లాలో ఆశాలపై కొంతమంది అధికారులు వేధింపుల కు గురి చేస్తున్నారని వేధింపులు ఆపాలని అన్నారు. ఈ బస్సు జాతా కార్యక్రమంలో ఆరుగురు తో కూడిన ప్రతినిధి బృందంతో పాటు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి . జ్యోతి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు టీ శారద ,డి రజిత ,జ్యోతి, ఎస్ స్వప్న, శివ లీల.కే స్వప్న, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు జిల్లా నాయకులు సిపెల్లి రవీందర్ అంజయ్య వనజ అశోక్ ప్రశాంత్ వెంకటస్వామి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# మానకొండూరు మండల ఎంఆర్పిఎస్ మహిళ అధ్యక్షురాలుగా మహంకాళి అనూష నియమకం



**కరీంనగర్ టౌన్, డిసెంబర్17(ది క్రైమ్ న్యూస్):** ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు జ్యోతి ఆదేశాల మేరకు మానకొండూరు మండల ఎంఆర్పిఎస్ మహిళ అధ్యక్షురాలు గా మహంకాళి అనూష ను నియమించడం జరిగింది మానకొండూరు మండలం మహిళా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ మాదిగ ఎంఆర్పిఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు దమ్మగళ్ళ లత మాదిగ ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దీకొండ రాజబాబు మాదిగ హాజరైనారు ఈ సందర్భంగా గజ్జల లక్ష్మణ్ దమ్మగళ్ళ లత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగంలో ముందుండాలని రానున్న రోజుల్లో అన్ని పార్టీలు మహిళలకు 30% టిక్కెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం మానకొండూరు మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలుగా మహంకాళి అనూషను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ కు ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు దమ్మగళ్ళ లత కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి జక్కంపల్లి శివకుమార్, కళ్యాణ్ కుమార్, దావు అంజలి, హారతి,పుష్ప,రేఖ,రేణుక పుల్లమ్మ,అరుంధతి, లాస్య,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాలను ఆపలేరు

## - సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట టోల్ ప్లాజా వద్ద గ్రామ పంచాయతిల సిబ్బంది మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో తిమ్మాపూర్ పోలీసులు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్కు తరలించగా సిబ్బందికి సిపిఐ,ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం నాయకులు బోయిని తిరుపతి మాట్లాడుతూ.... ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి ఒకటవ పిఆర్సి బేసిక్ వేతనం 19,500 అమలు చేయాలని ఈలోపు జీవో60 ప్రకారం ప్రతి సిబ్బందికి 15,600 వేతనాన్ని ట్రెజరీ ద్వారా చెల్లించి, జీవో 51లో మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరీలు యధావిధిగా కొనసాగించాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన సిబ్బంది కుటుంబానికి 10లక్షల నష్టపరిహారం, దహన సంస్కారానికి 30,000 ఆర్థిక సహాయాన్ని అందించి, కార్మికులకు సమాన వేతనాలు, ప్రమాద బీమా గ్రావిటీ, ప్రభుత్వ గుర్తింపు కార్డులు, వారాంతపు, పండుగ, జాతీయ ఆర్జిత సెలవు దినాలను అమలు చేసి, ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీ ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు నారదాసు ఆగం రావు, అధ్యక్షులు బుడిగే అంజయ్య, ఉపాధ్యక్షులు పప్పు శ్రీనివాస్, కోశాధికారి పాతకుల అంజయ్య, పంచాయతీ సిబ్బంది గోదారి శ్రీనివాస్, గాజుల కుమారస్వామి, దుర్గం శంకర్, డప్పు రామచంద్రం, ఉప్పులేటి అంజయ్య, బరిగెల మల్లవ్వ, గడ్డం లచ్చవ్వ, స్రవంతి పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జీవి రామకృష్ణారావు

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రానికి చెందిన తడ్కపల్లి శ్రీకర్ అనారోగ్యంతో మరణించగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ అంతిమయాత్రలో జీవి రామకృష్ణారావుతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల మధు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులు చేసిన లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి

## - మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్..



**ఎండపల్లి డిసెంబర్ 17(ది క్రైమ్ న్యూస్):** భా రా స పార్టీ అధిష్టానం కెటిఅర్ ఆదేశాలతో, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు మేరకుజగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం సూరారం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రైతుల అక్రమ ఆరెస్ట్ లకు నిరసనగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ...తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మరిచి రైతులను మభ్య పెట్టి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు.ఇప్పుడు అదే రైతులను అక్రమంగా అరెస్టు చేస్తూ నీయంకృత పాలనతో భయబ్రాంంతులకు గురిచేస్తూ తరతరాలుగా సాగు చేస్తున్న దళిత గిరిజనుల భూములు స్వాధీనం చేసుకోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో రైతులను ఇబ్బందులకు గురి చేయడం లగచర్లలో పేద రైతుల భూములను లాక్కొని రైతులను మోసం చేస్తుందని పేర్కొన్నారు. ఫార్మా కంపెనీ పేరుతో పెదప్రజల భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పాలనే నీచమైన ఆలోచనలతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద రైతులకు అరెస్టులు చేసి బేడీలు వేసి జైల్లో పెట్టడం రైతుల భూములు లాక్కొని ముఖ్యమంత్రి స్వలాభం కొరకు అభివృద్ధి పేరుతో వ్యాపారవేతలకు అప్పచెప్పడం సరికాదని అన్నారు. అభంశుభం తెలియని రైతులపై థర్డుడిగ్రీ ఉపయోగించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే రైతులను విడుదల చేయాలని ఈ సందర్బంగా ఆయన కోరారు.ఇకనైన ఇలాంటి నీచమైన పనులు కాంగ్రెస్ ప్రభుత్వం మానుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం,నాయకులు మెతుకు స్వామి, పడిదేం వెంకటేష్, గాధం భాస్కర్ భా రా స నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కొండచిలువ పట్టివేత



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 17:** కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం అతిపెద్ద కొండచిలువను పట్టుకున్నారు. కమాన్పూర్ క్రాస్ రోడ్ వద్ద కామెర నరసయ్య ఇంటి వద్ద కొండచిలువ ఉండగా కల్వచర్లకు చెందిన పాములను పట్టే ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ సభ్యుడు కారంగుల శ్రీనివాస్ కు సమాచారం ఇచ్చారు. దీంతో శ్రీనివాస్ కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద చెట్లలో ఉన్న కొండచిలువను పట్టుకొని సంచిలో వేశాడు. అనంతరం అదేంటి రామగిరిఖిల్లా ప్రాంతంలో వదిలివేయడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. సుమారు 15 ఫీట్ల పొడవు 15 కిలోల బరువు గల ఈ కొండచిలువను చూసేందుకు ప్రజలు భారీ ఎత్తున గూమికూడారు. ఈ ప్రాంతంలో ఇంత పెద్ద కొండచిలువ కనిపించడం ఇది ప్రథమమని ఈ ప్రాంత వాసులు తెలుపుతున్నారు.

# క్రీడాకారులకు దాతల సహకారంతో టీ షర్టు పంపిణీ

## - ఎంపీడీవో గుండె బాబు





కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్లో కమలాపూర్ మండలం నుండి సీఎం కప్ లో గెలుపొంది జిల్లా స్థాయికి చేరినటువంటి క్రీడాకారులకు దాతలు సహకారంతో టీ షర్టులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు మాట్లాడుతూ తప్పనిసరిగా రాష్ట్రస్థాయిలో కూడా సీఎం కప్ మన కమలాపూర్ మండలం నుంచి సాధించారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# రైతు చేతికి సంకెళ్ల ?

- మా భూములు ఇవ్వం అన్నందుకు రైతులను జైల్లో పెట్టడం అమానుషం
- పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మా భూములు ఇవ్వం అన్నందుకు లగచర్ల రైతులను జైల్లో పెట్టడం అమానుషం అని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ చౌరస్తాలో గల డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ లగచర్ల రైతులపై కాంగ్రెస్ దమనకాండను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. మేం భూములు ఇవ్వం అన్నందుకు ఆ రైతులపై కేసులు పెట్టి, జైల్లో పెట్టిన సందర్భంలో, ఆ రైతులలో ఒక రైతు గుండె నొప్పి వస్తుందని, ఆసుపత్రికి తీసుకు వెళుతూ, మానవత్వాన్ని మరచిపోయి ఆ రైతుకు సంకెళ్లు వేసి హాస్పటల్ కు తీసుకువెళ్లడం శోచనీయం అన్నారు. ఇటువంటి చర్యలను తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామన్నారు. రైతు అని చూడకుండా, అందున గిరిజన రైతు, వయస్సు పైబడిన వారు అని చూడకుండా బేడీలు వేసి తీసుకు వెళ్లడం ఎంతవరకు సమంజసం అన్నారు. అసలు ఆ రైతు చేసిన నేరం ఏమిటి, వాళ్ల భూములు ఎటువంటి ఫార్మాసిటీనకు ఇవ్వము, మేము బ్రతకాలి, ఇక్కడ కాకుండా ఎక్కడైనా పెట్టుకోండి అంటే వాళ్ల మీద కక్ష కట్టి వాళ్లను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తూ, వాళ్లను జైల్లో పెట్టి, వాళ్లను హింసించే విధానాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తా ఉందని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. రైతులనే ఆలోచన లేకుండా, దేశానికి అన్నం పెట్టే రైతును ఈ విధంగా హింసించడం చాలా ఘోరమైన విషయమని, ఇటువంటి దాన్ని తప్పకుండా సరిదిద్దుకోవలసిన అవసరం ఉందన్నారు. ఎవరైనా కూడా రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని పూర్తిస్థాయిలో చేయకుండా, రైతుబంధు ఇస్తామని రైతుబంధు ఇవ్వకుండా, కౌలు రైతులకు 12000 ఇస్తామని దాన్ని ఎగ్గొట్టి ఈ విధంగా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో మోసం చేసిందన్నారు. అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రైతుల ఆదుకోవాలని, అలాగే అమాయకులైన లగ చర్ల రైతులకు న్యాయం చేయాలని, వారిపై పెట్టిన కేసులను ఎత్తివేసి, వారిని జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్ కౌన్సిలర్లు పి చంద్రశేఖర్, నాంసాని సరేష్ బాబు, రేవల్లి స్వామి, లైసెట్టి బిక్షపతి, కో ఆప్షన్ సభ్యులు పహీమ్, రామగిరి చంద్రమౌళి, పట్టణ నాయకులు పెంచాల శ్రీధర్, బెక్కం ప్రశాంత్, ఖదీర్ ఖాన్, పెద్ది వెంకటేష్, సయ్యద్ జావిద్ ఉద్దీన్, వెన్నం రవీందర్ , పల్లె మధు, వైద శ్రీనివాస్, గొట్టేముక్కుల శ్రీనివాస్, కుక్క మనోజ్, మొలుగూరి సాగర్, సోషల్ మీడియా ఖాదర్, మండల నాయకులు ఎక్స్ ఎంపిటిసి వి శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు సలేంద్ర రాములు, మండల యూత్ ఉపాధ్యక్షులు ఆర్ ప్రేమ్ సాగర్, అందుగులపల్లి గ్రామ అధ్యక్షులు దామ సదయ్య, బీసీ సెల్ గ్రామ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజేశం, నాయకులు నర్ల అంజయ్య, జనగామ సదయ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రిటైర్డ్ పోలీస్ అధికారులు నిర్వహించిన పెన్షనర్స్ డే లో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి...



**కరీంనగర్ టౌన్, డిసెంబర్17(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ విద్యానగర్‌లోని ఓ ఫంక్షన్ హాలు నందు రిటైర్డ్ పోలీస్ అధికారులు నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పోలీస్ కమీషనర్‌తో పాటు ప్రొబేషనరీ యాదవ్ వసుంధర ఫౌరెబి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు పూల మొక్కలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులంతా దాదాపు 35 నుండి 40 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందిచారన్నారు. వారి సేవలు ఎంతో గొప్పవన్నారు. ఎన్నో సంఘ విద్రోహ శక్తులకు ఎదురొడ్డి పోరాడటం వల్లే ఈ రోజు శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. కొంతమంది అధికారులైతే విధినిర్వహణలో ప్రాణాలను సైతం కోల్పోయారన్నారు. వారి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం అన్నారు. ఇటీవల మరణించిన రిటైర్డ్ అధికారుల కొరకు రెండు నిమిషాల మౌనం పాటించారు. రిటైర్డ్ పోలీస్ అధికారుల అసోసియేషన్ లో చేరి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 40 మంది అధికారులను పోలీస్ కమీషనర్ పూల మాల వేసి శాలువాతో సత్కరించారు. నూతనంగా పోలీస్ శాఖలో చేరిన అధికారులకు రిటైర్డ్ పోలీస్ అధికారుల సేవలు ఆదర్శమన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ కమీషనర్ దృష్టికి తీసుకు రావాలన్నారు. వెంటనే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్ , టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, రిటైర్డ్ అధికారుల అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు రాజమౌళి, ముంతుజా, మల్లయ్య, లింగయ్య ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## యాదవ సంఘం భవనానికి భూమి పూజచేసి హైమాస్ లైట్లు ప్రారంభించిన సుడా చైర్మన్





**కరీంనగర్ టౌన్, డిసెంబర్17(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో యాదవ సంఘం భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పురుమళ్ల శ్రీనివాస్ తో కలిసి భూమి పూజ చేశారు అనంతరం రజ్వీచమన్ లోని కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంతో పాటు మున్సిపాలిటీలు, గ్రామాలలో అవసరమైన దగ్గర కమ్యూనిటీ భవనాలు రోడ్లు,మురికి కాలువలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగానే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. యాదవ సంఘ భవనానికి పది లక్షల రూపాయలు మరియు హైమాస్ లైట్లకు రెండున్నర లక్షలు మంజూరు చేయడం జరిగిందని మూడు నెలల్లో పనులు పూర్తి చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జి పురుమళ్ళ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ రమేష్, సాయిని తిరుపతి, శ్రీధర్ రెడ్డి, రాజిరెడ్డి, కాల్వ మల్లేశం, కాల్వ మురళి, కాల్వ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రెండు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు తప్పదు.. ఆ మార్పులను తేలికగా తీసుకోవద్దు!



క్యాన్సర్ అత్యంత ప్రాణాంతక వ్యాధి. అయితే, చికిత్సలు, మందులతో క్యాన్సర్ ఆటకట్టించొచ్చు. కానీ చికిత్స ఆలస్యమైతే రోగిని రక్షించడం కష్టం. అంతేకాకుండా క్యాన్సర్ చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది అందువల్లనే క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధిగా నేటికీ పరిగణిస్తుంటారు. ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలు, మందులు ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ చికిత్స ఆలస్యమైతే, రోగిని రక్షించడం కష్టం. ముఖ్యంగా శరీరంలో మూడు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలోని ఏ భాగంలోనైనా క్యాన్సర్ రావచ్చు. జన్యుపరమైన కారకాలు, విటమిన్లు, ఖనిజాల లోపం వల్ల కూడా క్యాన్సర్ వస్తుంది. శరీరంలో విటమిన్ సి లోపం క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. విటమిన్ సిని ఆస్కార్బిక్ ఆమ్లం అని కూడా పిలుస్తారు. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో పాటు విటమిన్ 'సి' కొల్లాజెన్ సంశ్లేషణ, గాయాల నయం, వ్యాధుల నివారణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ విటమిన్ లోపం వల్ల అన్నవాహిక, కడుపు, ఊపిరితిత్తుల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడానికి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్-సి అధికంగా ఉండే ఆహారాలు (పాలు, పాల ఉత్పత్తులు, నిమ్మకాయలు, టమోటాలు, క్యారెట్లు, చింతపండు మొదలైన సిట్రస్ పండ్లు) తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. విటమిన్ సితోపాటు విటమిన్ ఎ కూడా క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉంటుంది. ఇది కంటి చూపుతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, జన్యు నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ లోపం ఊపిరితిత్తులు, అన్నవాహిక, కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. క్యారెట్, గుమ్మడికాయ, పండిన బొప్పాయి, పాలకూర, నెయ్యి, వెన్న, కొవ్వు చేపలు, మాంసం, గుడ్లు వంటి వివిధ కూరగాయలలో విటమిన్ ఎ అధిక స్థాయిలో ఉంటుంది. కాబట్టి ఈ ఆహారాలను డైట్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు విటమిన్ డి ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సాధారణంగా విటమిన్ ఎ సూర్యకాంతి నుండి లభిస్తుంది. విటమిన్ డి లోపం వల్ల రొమ్ము, ప్రోస్టేట్, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ విటమిన్ లోపాన్ని భర్తీ చేయడానికి సూర్యరశ్మి తగిలేలా ఉండాలి. గుడ్డు సొనలు, సముద్రపు చేపలు, పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవాలి.

## ఇప్పటి మీరు ప్లాస్టిక్ బాటిళ్లలోనే నీళ్లు తాగుతున్నారా..? మీ ఆరోగ్యం అంతే సంగతి.. తస్మాత్ జాగ్రత్త..



క్యాన్సర్ వచ్చే ప్రమాదం: ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల శరీరం దానిలోని రసాయనాలతో ప్రత్యక్ష సంబంధంలోకి వస్తుంది. దీని కారణంగా మన శరీరం అనేక వ్యాధులకు రిజర్వాయర్‌గా మారుతుంది. ప్లాస్టిక్‌లోని సీసం, కాడ్మియం, మెర్క్యురీ వంటి రసాయనాలు శరీరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి విడుదలయ్యే రసాయనాలు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రోజుల తరబడి ప్లాస్టిక్ బాటిల్స్ లో నీరు తాగుతూ ఉంటే మనిషిలోని రోగనిరోధక శక్తి సన్నగిల్లే ప్రమాదం ఉంది. కాలేయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల థాలేట్స్ అనే రసాయనాలు మన శరీరంలోకి చేరి కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. అసలే ఇది వేసవి కాలం.. ప్లాస్టిక్ బాటిల్స్ పై ఎండ పడితే అవి మైక్రోప్లాస్టిక్ ను విడుదల చేస్తాయి. ఆ నీరు తాగితే హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. అండాశయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్‌లోని రసాయనాల వల్ల మహిళల్లో అండాశయ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ బాటిల్‌కు ఎండ తగిలితే..డయాక్సిన్ లాంటి విషపదార్థాలు నీటిలో కలుస్తాయి. ఆ నీరు తాగడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పొంచివుంది. ప్లాస్టిక్ బాటిల్‌తో ఇన్ని అనార్థలను ఎదుర్కొకక తప్పదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయంగా రాగి బాటిల్స్,ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న స్టీల్, మట్టి, వెదురు బాటిల్స్ వంటివి వాడితే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. తప్పనిసరిగా ప్లాస్టిక్ బాటిళ్లు ఉపయోగించుకోవాల్సి వస్తే ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్?ను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

## చెవి నొప్పిని లైట్ తీసుకోకండి.. అది తీవ్రమైన వ్యాధి లక్షణం కావచ్చు



చెవి నొప్పి.. కంటికి కనిపించకుండా మనిషిని ముప్పుతిప్పలు పెట్టే అనారోగ్య సమస్య.. మీరు తరచుగా చెవి నొప్పి సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..? మెడికల్ షాపులో లభించే ఏదో ఒక డ్రాప్స్ వేసి ఉపశమనం పొందుతున్నారా..? ఇలా చేయటం ప్రమాదం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తరచూగా వచ్చే చెవి నొప్పిని నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది చాలా తీవ్రమైన వ్యాధులకు కారణం కావచ్చునని చెబుతున్నారు. చెవి నొప్పిని తేలికగా తీసుకుంటే, అది భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని చెబుతున్నారు. చెవి నొప్పిని వదిలించుకోవడానికి ప్రజలు తరచుగా ఆయుర్వేదం లేదా, ఏదొక నొప్పి నివారణ మందులు తీసుకుంటారు. వాటివల్ల ఈ నొప్పి నయమవ్వచ్చు.. కాకపోవచ్చు. చెవి నొప్పి ఒకటి రెండు రోజులకంటే ఎక్కువ ఉంటే, దానిని నిర్లక్ష్యం చేయడం సరికాదంటున్నారు. అలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు. చెవి నొప్పి సమస్య ఉన్నప్పుడు నీరు, షాంపూ చెవుల్లోకి వెళ్లకుండా చూసుకోవాలి. దీని వల్ల కూడా చెవి నొప్పి మరింత తీవ్రమవుతుంది. కాబట్టి స్నానం చేసేటప్పుడు చెవ్వుల్లో కాటన్ పెట్టుకోవడం మంచిది.

# రామగుండం సీ పీ తో కేరళ స్కూల్ విద్యార్థుల ఇంటరాక్షన్

**లక్షెట్టిపేట, డిసెంబర్ 17 (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ తో కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు సోమవారం కమిషనరేట్ లో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ను పలు రకాల ప్రశ్నలు అడిగారు. ముఖ్యంగా లక్ష్యాన్ని ఎలా సాధించాలి? సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎలా రాణించాలి? ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాలు, వాటి ప్రభావం, నివారణ మార్గాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రశ్నలకు కమీషనర్ ఓపికతో, విద్యార్థులకు అర్థమయ్యేలా జవాబులిచ్చారు. అంతేకాకుండా నేరాలు జరిగినప్పుడు పోలీసులు సేకరించే ఆధారాలు, సాక్ష్యాలు ఎలా ఉంటాయో ఉదాహరణలతో కమీషనర్ విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ తీసుకునే చర్యల గురించి కమీషనర్ చిన్నారులకు విపులంగా



వివరించారు. తల్లిదండ్రులు పట్ల, పెద్దల పట్ల, సమాజం పట్ల ఎలా నడుచుకోవాలో విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకుని బాగా చదువుకోవాలని, సమాజంలో ఉత్తమ పౌరులుగా రాణించాలని సూచించారు. ప్రతి విద్యార్థిని జీవితంలో మీ లక్ష్యం ఏమిటి? ఏమి కావాలనుకుంటున్నారు? అంటూ కమీషనర్ అడిగి విద్యార్థులలో భవిష్యత్ పట్ల ప్రేరణను నింపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమేనని, ఎవరిని చులకనగా చూడలేమని, అందరూ బాధ్యతయుతంగా నడుచుకుంటేనే మంచి సమాజం సాధ్యమని కమీషనర్ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకళ ఎస్ నాయర్, కరెస్పాండంట్ అనీష్ సిద్ధార్థ, టీచర్స్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# ప్రయివేట్ యాజమాన్యం, పట్టభద్రులతో సమావేశం

## - వారికి ఓటు ప్రాముఖ్యతను తెలిపిన ఇండిపెండెంట్ పట్టభద్రుల అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**కరీంనగర్ టౌన్, డిసెంబర్17(ది క్రైమ్ న్యూస్):** పట్టభద్రుల ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రం లో ప్రయివేట్ యాజమాన్యం, పట్టభద్రులతో సమావేశమై వారికి ఓటు ప్రాముఖ్యతను తెలిపి మద్దతు కోరిన ఇండిపెండెంట్ పట్టభద్రుల అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, 22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని అన్నారు. ట్రస్మా సంఘాన్ని స్థాపించి అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమలు, ముఖ్యంగా కరోనా టైంలో గురుదక్షిణ పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2000 రూపాయలు, 25 కిలోల బియ్యం ఇప్పించానని అన్నారు. అన్ ట్రైనింగ్ టీచర్స్ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ట్రేనింగ్ ఇచ్చేలా కృషి చేసానని అన్నారు.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని, పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి కి, కేంద్ర ప్రభుత్వం విద్యా సుంకం పేరుతో లక్షల కోట్లు కూడా పెట్టి విద్య వ్యవస్థకు ఖర్చు పెట్టకుండా దానిని వేరే పద్దు కు మారుస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల ద్వారా ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వారికి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ మరి హెల్త్ కార్డులాకై కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా కాదు మీకు సేవ చేసే సేవకుడిగా వస్తున్నాను అని, గ్రంథాలయాల బలోపేతం చేస్తాను అన్నారు ఈరోజుల్లో గ్రంథాలయాలను సరైన వసతులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని.



ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పాలకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్న అని,తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కై ఏడవ రోజు నిరవధిక సమ్మె చేస్తున్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను కలసి తన పూర్తి మద్దతును తెలిపిన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న ఏడవ రోజు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించే ట్రస్మా తరుపున మద్దతు ప్రకటించిన యాదగిరి శేఖర్ రావు. గత ప్రభుత్వము ఇచ్చిన న్యాయమైన హామీలను వెంటనే నెరవేర్చి తమను రెగ్యులరై చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా ఐదు లక్షల సౌకర్యం కల్పించాలని కోరారు.12 నెలల వేతనముతో పూర్తి జీతభత్యాలు చెల్లించాలని కోరారు. మహిళలకు 180 రోజులతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ వచ్చేలా కృషి చేయాలని కోరారు. మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్





చేశారు.ఇప్పటికైనా గవర్నమెంట్ స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేదంటే ప్రతి జిల్లా నుండి పాదయాత్రగా వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మ నిర్మల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ట్రస్మ టౌన్ ప్రెసిడెంట్ అయ్యన్న గారి శ్రీధర్, ట్రస్మ టౌన్ జనరల్ సెక్రెటరీ జి.శ్యాం ప్రకాష్, మస్తాక్ జావిద్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి పోలంపల్లి మాజీ ఎంపీటీసీ కృషి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లికి చెందిన మహమ్మద్ హైదర్ ఆర్థిక పరిస్థితి సరిగా లేక తన కుమార్తె వివాహనికై ఇబ్బందులు పడుతున్న క్రమంలో స్థానిక మాజీ ఎంపిటిసి బండారి రమేష్ గౌడ్ స్పందించి దాతలను సహాయం కోరగా కరీంనగర్ లోని ఆదర్శ హాస్పిటల్ కరివేద సత్యనారాయణ రెడ్డి ద్వారా 19000, కాంగ్రెస్ నాయకులు మామిడి అనిల్ ద్వారా 5000, తిమ్మాపూర్ రెవెన్యూ అధికారి అక్బర్ ద్వారా 5000, తాళ్లపల్లి ప్రశాంత్ గౌడ్ ద్వారా 3000 మొత్తం 32 వేల రూపాయలు సేకరించి పెళ్లి సామాగ్రిని తానే స్వయంగా కొని హైదర్ కుటుంబానికి అందజేశారు. తన కూతురు వివాహానికి ఆదుకున్న దాతలకు, దాతల ద్వారా సహాయానికి పరోక్షంగా కృషి చేసిన తాజా మాజీ ఎంపిటిసి బండారి రమేష్ కి హదర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ బండారి రమేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకుడు ఆషీక్ పాషా, బుడిగే సంపత్ గౌడ్,ఎండి సర్వర్ పాషా,మావురపు రమేష్, హైదర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది అరెస్టు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 17:** కమాన్ పూర్ గ్రామపంచాయతీ కారోబార్లను ముందస్తు జాగ్రత్తగా అదుపులోకి తీసుకోవడం జరిగింది. చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలను ఇవ్వాలని చలో అసెంబ్లీకి వెళ్తున్న కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల గ్రామ పంచాయతి సిబ్బందిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు భూమయ్య, ప్రధాన కార్యదర్శి భీమరాజు, రమేష్, శంకర్, సంతోష్, సాకేత్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

# వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం : డీఎంకే ఎంపీ కనిమొళి

**న్యూఢిల్లీ (ది క్రైమ్ న్యూస్):** 'ఒకే దేశం, ఒకే ఎన్నిక బిల్లును తాము వ్యతిరేకిస్తున్నట్లు లోక్‌సభలో ఖరాఖండిగా చెప్పామని డీఎంకే ఎంపీ కనిమొళి చెప్పారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, అందుకే తాము దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆమె తెలిపారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు సమాఖ్య హక్కులకు, ప్రజల ఆకాంక్షలకు కూడా విరుద్ధమని అన్నారు. ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాలను ఐదేళ్ల కాలానికి ఎన్నుకుంటారని, కానీ మీరు వాళ్ల హక్కును దూరం చేస్తారని అనుకోవడం లేదని కనిమొళి వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఎన్నేళ్లు ఉండాలనే అధికారాన్ని ప్రజల నుంచి లాక్కుని కేంద్ర ఎన్నికల సంఘానికి ఇవ్వడం కరెక్ట్ కాదని అన్నారు. కాబట్టి తాము ఈ బిల్లును అంగీకరించబోమని అన్నారు. ఇవాళ కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాంతోపాటే బిల్లును జేపీసీకి పంపాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనపై లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించి జేపీసీకి అప్పగించారు.

# మంథని ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ కార్యాలయం ఆఫీసులో ఇనుప పైపులు, విద్యుత్ మోటార్స్ చోరీ

- దొంగలను పోలీసులకు అప్పగించిన స్థానికులు
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్న ఆర్డబ్ల్యూఎస్ ఆఫీసు - దొంగతనాలకు స్థానిక సిబ్బందితో సంబంధాలు కలిగి ఉన్నట్టుగా వినికిడి




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 17:-** మంథని ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ కార్యాలయం ఆఫీసులో ఇనుప పైపులు, విద్యుత్ మోటార్స్ చోరీలకు గురైతున్న చోద్యం చూస్తున్న అధికారులు గతంలో పలుమార్లు దొంగతనం జరిగిన కూడా దొంగలను గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోక పోగా వారిని వదిలేసిన ఘనత మంథని ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ కార్యాలయం ఆఫీస్ వారికే దక్కిందని ప్రజలు చెపుతున్నారు.జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు ప్రభుత్వ ఆస్తిపై నిర్లక్ష్యం వహించి దాదాపు ఒక లారీ లోడు పైపులు ఆఫీసులో ఉండగా అందులోనుండి సగానికి పైగా పైపులు చోరీ చేసినట్లు తెలిసింది. ఇంత చోద్యం జరుగుతున్న నిమ్మకు నీరెత్తన్నట్టు అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కలెక్టర్, పై అధికారులు స్పందించి తక్షణమే సంబంధించిన ఆఫీస్ సిబ్బందిపై అలాగే అధికారులపై చర్య తీసుకొని తక్షణమే ఆఫీసు ప్రాంగణంలో కంచ నిర్మించి తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# కార్యాలయం ముందు నిరసన తెలిపిన కూతురు, తండ్రి



**ముత్తారం.డిసెంబర్.18.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కొండ్ల చంద్రకళ అనే మహిళ మంగళవారం బైఠాయించి నిరసన వ్యక్తం చేసింది.తన భర్త రవి మరో మహిళతో సంబంధం పెట్టుకొని తనకు తెలియకుండా తమ భూమిని వేరే వారికి పట్టా చేశాడని వృద్ధ తండ్రితో నిరసన తెలిపింది.అయితే ఈ భూమి విషయంలో తనకు తెలియకుండా అమ్మేందుకు వీలు లేకుండా చర్యలు తీసుకోవాలని గతంలో తహసీల్దారుకు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసినప్పటికి భూమిని తమకు తెలియకుండా ఎలా పట్టా చేశారని నిరసన తెలిపారు.వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ఇతరులకు చేసిన పట్టాను రద్దు చేయాలని ఆమె కోరింది.

# అన్నం పెట్టే రైతుల చేతులు సంకేళ్లా

- ఇది ప్రజా పాలన కాదు పోలీస్ పాలన
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** అన్నం పెట్టే రైతుల చేతులు సంకేళ్లా ఇది ప్రజా పాలన కాదు పోలీస్ పాలన లగచర్ల రైతులకు పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల బాధితులకు న్యాయం చేయాలిని రైతులపై పెట్టినా కేసులు ఎత్తి వేయాలి డిమాండ్ చేశారు. భూములివ్వని రైతులపై థర్డ్ డిగ్రి అక్రమ కేసులా అని ప్రశ్నించారు. రాష్ట్రం లో నిరంకుశ పాలన సాగుతోందని రైతు బతికే పరిస్థితి ఈ రాష్ట్రం లో లేదన్నారు. గిరిజన రైతులకు సంకేళ్లా సిగ్గు సిగ్గని ఇది లూఠీ రాజ్యం లాఠీ రాజ్యమన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్ బోడ్డు రవీందర్ పర్లపల్లి రవి జిమ్మిబాబు నూతి తిరుపతి తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ పిల్లి రమేష్ కుడుదుల శ్రీనివాస్ ముద్దసాని సంధ్యా రెడ్డి యాసర్ల తిమ్మెతి నిట్టూరి రాజు వడ్లూరి రాములు వెంకన్న అవునూరి వెంకటేష్ కనకలక్ష్మి గుంపుల లక్ష్మి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## లఘు చెర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనబాట







**కరీంనగర్ టౌన్, డిసెంబర్17(ది క్రైమ్ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు లఘు చెర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనబాట పట్టాయి. కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామక్రిష్ణ రావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం లగుచర్ల రైతుల పై కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి.రామకృష్ణ రావు మాట్లాడుతూ దళిత గిరిజనులు రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని అగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఓసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయమాటలతో రైతన్నల భూములను లాక్కొని అదానికి, తన అల్లుడికి అప్పచెప్పేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి పది నెలలుగా విజ్ఞప్తి చేసినపట్టించుకోకుండా, నిరంకుశంగా, పాసవికంగా పేద రైతన్నల పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము. కొడంగల్ నియోజకవర్గం తన జాగీరుగా భావిస్తూ తన సోదరులతో పేద బడుగు బలహీన దళిత గిరిజన రైతుల పైన చేస్తున్న అరాచకాలను, అణచివేతను, ముఖ్యమంత్రి రేమంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు చేసిన థర్డ్ డిగ్రీ టార్చర్ ను మీ దృష్టికి తీసుకు వస్తున్నాం అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైలులో పెట్టి, రైతన్న చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను, పోలీసుల అణిచివేతను వేధింపుల నుండి వారిని కాపాడాలని మీకు నిర్ణప్తి చేస్తున్నాము,అగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ. అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని, ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగ నిర్మాత అయిన మీకు విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు బండారి వేణు కంసాల శ్రీనివాస్ గందె మాధవి మహేష్ జంగిలి సాగర్ దిండిగాల మహేష్ కరీంనగర్ రూరల్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ద పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, నగర బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ, నగర బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్ గారు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ ఏసిపి

### - అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోని రామగుండం టౌన్ ప్లానింగ్ ఏసిపిని, అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి - చర్యలు తీసుకోపోతే కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
### - ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య హెచ్చరిక




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ పరిధి కాశి పల్లి లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అక్రమంగా నిర్మించిన హోటల్ శ్రీమయి లగ్జరీ వెనకాల నూతన భవనాన్ని తొలగించాలని రామగుండం నగరపాలక సంస్థ ఇన్చార్జ్ కమిషనర్ అరుణశ్రీ కి ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులలో చలనం లేదని, అక్రమ నిర్మాణాలకు అండగా ఉన్న టౌన్ ప్లానింగ్ ఏసిపి ని అధికారులకు వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేసారు. స్తానిక భాస్కర్ రావు భవన్ లో మంగళవారం నాడు జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం ముఖ్య అతిథిగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య హాజరై మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ అనుమతులు మంజూరు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ పరిధిలోని కాశి పల్లి లో శ్రీ మై లగ్జరీ హోటల్ వెనకాల ఒక పెద్ద భవనం నూతనంగా నిర్మాణం జరిగిందని ఆ యొక్క భవనానికి ఎలాంటి సెల్లార్ అనుమతులు తీసుకోకుండా గ్రౌండ్ ఫ్లోర్ అనుమతితో అక్రమంగా సెల్లార్ను నిర్మించడం జరిగిందని మరి అనుమతి ఇవ్వడానికి ఆ భవనాన్ని సందర్శించిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ విధంగా అనుమతిచ్చారు తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణం జరుగుతున్నప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నూతన మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 174(5), 178(1), 181(2) ప్రకారం ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా అవినీతికి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నూతన భవనం నిర్మాణం జరుగుతున్న సందర్భంలో ఇన్స్పెక్షన్ కి వెళ్లకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు భవనం పూర్తయిన అనంతరం అన్ఆథరైజ్డ్ కన్స్ట్రక్షన్ పెనాల్టీ వేసి చేతులు దులుపుకోవడం సరి అయిన చర్య కాదని అన్నారు. అనుమతి లేకుండా చిన్న రేకుల షెడ్డు వేసుకుంటేనే హుటాహుటిన టౌన్ ప్లానింగ్ అధికారులు



స్పందించి నిర్మాణాలను కూలగొడుతున్న అధికారులకు పారిశ్రామిక ప్రాంతంలో ఇంత పెద్ద భవనం అక్రమ నిర్మాణం అని తెలిసిన ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం అధికారుల అవినీతికి నిదర్శనమని అన్నారు. కార్పొరేషన్ ప్రాంతంలో ఉన్నోళ్లకు ఒక చట్టం లేనోళ్లకు ఒక చట్టం లాగా కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరించడాన్ని తప్పుబట్టారు.కాశిపల్లి లో అక్రమంగా నిర్మాణం జరుగుతున్న భవనంపై వెంటనే చర్యలు తీసుకోకపోతే రామగుండం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు సాదుల శివ , ఆసాల నవీన్ రాణవేణి సుధీర్ కుమార్ , వినయ్ కుమార్, మహేష్ పాల్గొన్నారు.

# రైతులను వెంటనే విడుదల చేయాలని డా. బి ఆర్ అంబేద్కర్‌కు వినతిపత్రం



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని భారతీయ రాష్ట్ర సమితి(బిఆర్ ఎస్ )పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఈ రోజు హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలో లగచర్ల పేద గిరిజన, దళిత రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ జైల్లో మగ్గుతున్న పేద రైతులను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు ,కమలాపూర్ ఎక్స్ సర్పంచ్ కట్కూరి విజయ- తిరుపతి రెడ్డి ,ఎక్స్ జడ్పీటీసీ మారేపెల్లి నవీన్ కుమార్, ఎక్స్ఎం పీటీసీ వెక్కటేశ్వర్ల, పుల్ల శ్రీనివాస్, శనిగరపు సమ్మయ్య, పుల్ల పున్నం,మాట్లా రాజు, జెట్టి పవన్ ,మాట్లా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఓబిసి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలోమహిళా రైతులకు, కూలీలకు శిక్షణ





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో రైతు వేదికలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ బీసీఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మహిళా రైతులకు ,కూలీలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడమైనది.మహిళా రైతులకు(పిపికిట్టు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో బీసీఐ ప్రాజెక్టు పియు రిస్పోంసింగ్ మేనేజర్ మహేందర్ మాట్లాడుతూ పత్తి పంటలో మహిళలకు మరియు కూలీలు రాసాయన పురుగు మందులు వాడకం వల్ల కలిగే నష్టాలు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అదేవిధంగా నాణ్యమైన ప్రతి ఎలా పండించడంమరియు బాల కార్మికుల నిర్మల గురించి మాట్లాడడం జరిగింది .ఈ సమావేశంలో పాల్గొన్న కె.వి.కె హోమ్ సైన్స్ ప్రశాంతి మేడం మాట్లాడుతూ మహిళ రైతులకు మరియు కూలీలు అదనపు ఆదాయం కొరకు వారికి కావలసిన జీవనోపాదులు గురించి వివరిస్తూ, మహిళలకు కావలసిన ఆహారంలో తీసుకోవాల్సిన పోషక విలువల గురించి వివరించారు ఈ సమావేశంలో పాల్గొన్న గూడూరు క్లస్టర్ ఏఈఓ ప్రశాంత్ మాట్లాడుతూ రైతులు వారి కొయ్యలు కాల్చకుండా భూమిలో కలియదున్నాలని భూమిలో పాటు కోసం తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు గురించి వివరిస్తూ రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను మాత్రమే వాడాలని సూచనలు ఇచ్చారు ఈ సమావేశంలో బీసీఐ ప్రాజెక్టు సిబ్బంది పి యు రెస్కోప్ మేనేజర్ మహేందర్ ( కే,వి, కే, ) హోమ్ సైన్స్ సైంటిస్ట్ ప్రశాంతి,గూడూరు క్లస్టర్ ఏఈఓ ప్రశాంత్ మరియు బీసీ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్, ఈరబోయిన సతీష్, రాకేష్ , రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### - ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన రామగిరి మండల ఎంపీడీవో బద్రి శైలజ రాణి







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబరు 17:** ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఎలాంటి తప్పులకు తావు లేకుండా నిర్వహించాలని రామగిరి మండల ఎంపీడీవో బద్రి శైలజ రాణి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంగళవారం రామగిరి మండలంలోని ఆదివారంపేట, నాగేపల్లి, రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బద్రి శైలజ రాణి మాట్లాడుతూ. ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం నీడ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇండ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు.ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామన్నారు.సర్వేకు దరఖాస్తు చేసుకున్న వారు సర్వేకు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో ఉమేష్, పంచాయతీ కార్యదర్శులు పి.స్వప్న, ఏం. వేణుగోపాల్, జి.సంతోష్,ఫీల్డ్ అసిస్టెంట్లు ముప్పిడి నాగేష్, కన్నూరి రాజయ్య, సందవేణ జ్యోతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎండు కొబ్బరి ముక్క తింటే ఎన్ని లాభాలో తెలుసా..?



## నరాల సమస్యతో బాధపడే వారికి వరంలాంటిది..!

మన దేశంలో ఎండు కొబ్బరిని అందరి ఇళ్లలో వాడుతుంటారు. పూజ నుండి వంట వరకు అన్నింటిలో కొబ్బరిని ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరిని అనేక వంటకాల తయారీలో కూడా వాడుతుంటారు. ఇది తినడానికి చాలా రుచిగా కూడా ఉంటాయి. ఎండు కొబ్బరిని ఉపయోగించడం వల్ల ఆహారం రుచి పెరగడమే కాకుండా, దాని వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. ఎండుకొబ్బరిలో ప్రొటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, మాంగనీస్, సెలీనియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు ఉంటాయి. అంతే కాకుండా ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి. అయితే ఎండు కొబ్బరి తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఎండు కొబ్బరి వల్ల కలిగే లాభనష్టాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. రుచి కోసం ఎండు కొబ్బరి తినడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తుండగా, ఏదైనా తీపి లేదా కూరగాయలలో ఎండు కొబ్బరిని కలుపుకుంటే, దాని రుచి మరింత పెరుగుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అనేక ఇతర వ్యాధులు కూడా నయమవుతాయి. ఇందులో ఉండే గుణాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్ ను కూడా సులభంగా తగ్గిస్తాయి. కాబట్టి తరచుగా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఎండుకొబ్బరిని ఆహారంలో తీసుకోవాలి. ఎండు కొబ్బరి తినడం వల్ల మన మెదడుకు పదును పెట్టడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అదే సమయంలో మన హృదయాన్ని బలపరుస్తుంది. కొబ్బరిని పొడి లేదా తడి రూపంలో తినడం వల్ల మన జుట్టుకు చాలా మేలు జరుగుతుంది. ఎండు కొబ్బరిని తినడం వల్ల మన జుట్టు రాలడం ఆగిపోతుంది. క్రమంగా కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. పైగా మీ కేశాలు నల్లటి రంగులో నిగనిగలాడుతుంది. అంతేకాదు.. ఎముకలకు కూడా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన ఎముకలకు బలం చేకూరడంతో పాటు వాటిలోని పగుళ్ల శబ్దం కూడా ఆగుతుంది. ఎండు కొబ్బరి తినడం తలనొప్పితో బాధపడేవారికి చాలా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తింటే మన శరీరానికి బలం చేకూరుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. దీని వల్ల రక్తం లేకపోవడం పోతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీని వల్ల మీరు ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్లను చాలా వరకు నివారించవచ్చు. ఎండిన కొబ్బరిని తీసుకోవడం గుండెకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎండు కొబ్బరిని రోజూ తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే, ఎండు కొబ్బరి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు కొబ్బరిని ఎక్కువ మోతాదులో తినకూడదు. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో చాలా పోషకాలు ఉంటాయి. అందువల్ల, మీరు దీనిని తీసుకుంటే, ఇది రొమ్ము క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించవచ్చు. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. మీరు దానిని ఎక్కువగా తీసుకుంటే, వాంతులు, కడుపు నొప్పికి కారణం కావచ్చు. ఎండిన కొబ్బరిని అధికంగా తీసుకోవడం మధుమేహ రోగులకు మంచికాదంటున్నారు. ఎందుకంటే కొబ్బరిలో చాలా చక్కెర ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి.



# ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారాన్ని ఎన్ని గంటల తర్వాత తినకూడదు?



బిజీగా ఉన్న నగర జీవితంలో ఆకలితో ఉన్నప్పుడు తాజా ఆహారాన్ని తయారు చేయడం సాధ్యం కాదు. అయితే ఆహారం త్వరగా చెడిపోకుండా ఉండేందుకు, ఎక్కువ సేపు పాడైపోకుండా ఉండేందుకు ఆహారాన్ని తయారు చేసి ఫ్రిజ్‌లో పెట్టే వారు చాలా మందే ఉన్నారు. సమయాన్ని ఆదా చేయడానికి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. రిఫ్రిజిరేటర్‌లో మిగిలిపోయిన వాటిని నిల్వ చేయడం ఉద్దేశ్యం ఆహారం వృధా కాకుండా నిరోధించడం లేదా సమయాన్ని ఆదా చేయడం. ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం పాడైపోకుండా కాపాడుతుంది. గడ్డకట్టడం ఉద్దేశ్యం ఏమిటంటే, కూరగాయలు, పండ్లు పాడవకుండా నిరోధించడం ద్వారా ఎక్కువ కాలం తాజాగా ఉంచడం. కానీ అన్ని ఆహారాలు ఎక్కువ కాలం ఉండవు. అందుకే రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన ఆహారం, పండ్లు, కూరగాయలు ఎంత సమయం తర్వాత తినకూడదో తెలుసుకుందాం. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన వండిన అన్నం 1 రోజులోపు తినాలి. మీరు వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే అది తక్కువ సమయంలో దాని పోషక విలువలను కోల్పోతుంది. అయితే ఆయుర్వేదం ప్రకారం, అన్ని వండిన ఆహారం కేవలం 6 గంటల పాటు పోషకాహారాన్ని అందిస్తుంది. ఆ తర్వాత దానిలోని పోషకాలు కోల్పోతాయి. మీరు గోధుమ రోటీని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే, అది రోటీని తయారు చేసిన 12 నుండి 14 గంటలలోపు తినాలి. అలా చేయకపోతే, అందులో ఉన్న పోషకాలు పోతాయి. ఎక్కువసేపు ఫ్రిజ్‌లో ఉంచిన బ్రెడ్‌ను తిన్నట్లయితే మీకు కడుపు నొప్పిని కూడా వస్తుంది మీరు మీ భోజనంలో మిగిలిపోయిన పప్పును చెడిపోకుండా ఉండటానికి మీరు ఫ్రిజ్‌లో ఉంచినట్లయితే, దానిని 2 రోజులలోపు తినండి. రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచిన పప్పును 2 రోజుల తర్వాత తింటే, కడుపులో గ్యాస్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. చాలా సార్లు మనం ఫ్రిజ్‌లో ఒక వారం పాటు పండ్లు, కూరగాయలను నిల్వ చేస్తాము. అయితే ఎక్కువ కాలం పాటు ఫ్రిజ్‌లో ఉంచిన కూరగాయలు, పండ్లు వాటి పోషక విలువలను కోల్పోతాయి. వాటిని తినడం వల్ల మీకు మంచి కంటే హాని ఎక్కువ. కూరగాయలు, పండ్లు కోయకుండా 3 నుండి 4 రోజులు ఉంచవచ్చు. అంతకంటే ఎక్కువ రోజులు ఉంచకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మీరు తరిగిన పండ్లను శీతలీకరించినట్లయితే, అది 6 గంటలలోపు తినాలి. లేకుంటే అది మీ అనారోగ్యానికి కారణమవుతుంది. బియ్యం, పప్పు, రోటీ లేదా రోటీ పిండి వంటి ఏదైనా రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన తర్వాత అన్ని వస్తువులను పూర్తిగా పాత్రతో కప్పి, వండిన ఆహారాన్ని 24 గంటల్లోపు తినాలి.

# కొవ్వే కదా అని లైట్ తీసుకోకండి.. తేడా కొడితే మీ పని అంతేనట.. బీకేర్‌ఫుల్..



కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు ప్రతీ ఇంట్లో కూడా పట్టిపీడిస్తోంది. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణం.. బయటి ఆహారం ఎంత ఎక్కువగా తీసుకుంటే అంత చెడ్డ కొలెస్ట్రాల్ ఉంటుంది. ప్రతీరోజూ వ్యాయామం చేయకపోతే ప్రమాదం ఎక్కువ అవుతుంది. అయితే, మీ జీవక్రియ బాగా ఉంటే, కొలెస్ట్రాల్ స్థాయిల గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ ఒక్కసారిగా పెరిగితే ప్రమాదం కొనితెచ్చున్నట్లే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, అది రక్తనాళాల్లో పేరుకుపోతుంది. దీని వల్ల రక్తనాళాలు ఇరుకుగా మారి రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది రక్తపోటు, గుండె జబ్బులు ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ అధిక స్థాయిలు ఏ సమయంలోనైనా గుండె సమస్యలకు దారితీస్తుంది. కానీ చాలా తక్కువ మందికి అధిక కొలెస్ట్రాల్, దాని ప్రభావాల గురించి తెలుసు.. అందుకే గుండెపోటు, పక్షవాతం లాంటి ప్రమాదకర వ్యాధులకు దూరంగా ఉండాలంటే.. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించుకోవాలి. అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు: కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కొంచెం గట్టిగా నడిచినా, మెట్లు ఎక్కినా ఊపిరి పీల్చుకునేందుకు ఆయాసంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో చాలా మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కళ్ల కింద ఉబ్బడం కొలెస్ట్రాల్ లక్షణం. కొన్నిసార్లు పసుపు రంగు మచ్చల్లాంటివి కళ్ళపై కనిపిస్తాయి. ఇది హై కొలెస్ట్రాల్ లక్షణం కూడా కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే శరీరంలో రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఒక్కసారిగా నరాలు మొద్దుబారిపోతాయి. ఆ సమయంలో కాళ్లకు చలనం కూడా అనిపించదు.. ఛాతీ నొప్పి, ఛాతీలో ఒత్తిడి, అసౌకర్యం కొలెస్ట్రాల్ పెరిగిన లక్షణాలు. ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అడ్డంకులు ఏర్పడతాయి. దీనివల్ల గుండె జబ్బులు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ వల్ల కూడా అధిక రక్తపోటు రావచ్చు. అధిక రక్త కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనులపై ఒత్తిడిని కలిగిస్తాయి. దీని కారణంగా, రక్త ప్రసరణ చెదిరిపోతుంది.. రక్తపోటు పెరుగుతుంది. కొలెస్ట్రాల్ వల్ల దృష్టి మసకబారుతుంది. కళ్లు దెబ్బతింటాయి. అందుకే.. ఇలాంటి పరిస్థితిని తెచ్చుకోవద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకునే మార్గాలు.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తినడం, మద్యం త్రాగటం నియంత్రించాలి. వీధి ఆహారాన్ని తరచుగా తినవద్దు. నూనె, కొవ్వు రహిత ఆహారానికి దూరంగా ఉండాలి. కూరగాయలు, ధాన్యాలు, గింజలు, పండ్లు, చేపలు మొదలైన వాటిని ఎక్కువగా తినండి. తినడం, త్రాగడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. తగినంత నిద్ర పొందండి, ఒత్తిడిని తగ్గించుకోండి. ప్రతి 3 నెలలకు రక్త పరీక్ష చేయడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేయండి. ఇవన్నీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి..

## ఇంత చిన్న వెల్లుల్లి ఏం చేస్తుందనుకుంటే పొరపాటే..! ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇలా తింటే..

# ఎన్నో రోగాలకు దివ్యౌషధం..!!

అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే ఆహార పదార్థాలలో వెల్లుల్లి ఒకటి. వెల్లుల్లిలో విటమిన్లు సి, కె, ఫోలేట్, మాంగనీస్, సెలీనియం, ఫైబర్, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, కాపర్, పొటాషియం వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసాన్ని ఉదయాన్నే పరగడుపున తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగితే ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వెల్లుల్లి రసం తాగడం వల్ల పొట్టలోని ఇన్ఫెక్షన్లు, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కూడా అదుపులో ఉంటుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ దీనికి సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడేవారు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ సమయంలో వెల్లుల్లి రసం తాగాలి. ఇది చెడు కొలెస్ట్రాల్‌తో పోరాడి టాక్సిన్స్ ను బయటకు పంపిస్తుంది. వెల్లుల్లి రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. రోజూ వెల్లుల్లి రసం తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధులు దూరం అవుతాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వెల్లుల్లి శ్వాసకోశసమస్యలనుండికూడాఉపశమనంకలిగిస్తుంది.వెల్లుల్లిలోఉండే యాంటీబ్యాక్టీరియల్ భాగాలు దీనికి సహాయపడతాయి. ఉదయాన్నే వెల్లుల్లి రసాన్ని తాగడం వల్ల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు దూరం అవుతాయి. ఇమ్యూనిటీ పెరుగుతుంది. వెల్లుల్లి కాలేయ ఆరోగ్యానికి కూడా మంచిది. కాలేయం, మూత్రపిండాలు, రక్తప్రవాహానికి అద్భుతమై డిటాక్స్ ఫైయర్ గా పనిచేస్తుంది. మెదడు పనితీరును రక్షిస్తుంది. జ్ఞాపకశక్తి, దృష్టి మెరుగుపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లిని తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్‌ల రిస్క్ తగ్గుతుంది. బరువు తగ్గడానికి వెల్లుల్లి రసాన్ని కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు. శరీరంలోని అనవసరమైన క్యాలరీలను కరిగించడంలో ఇవి మేలు చేస్తాయి. వెల్లుల్లి రసం బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల మెదడు ఆరోగ్యానికి కూడా మంచిది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. చర్మ ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి తోడ్పడుతుంది. మొటిమలను, మంటను తగ్గిస్తుంది.



# ఈ గింజాలు ఆరోగ్యానికి వరం కంటే ఎక్కువ..! రోజూ తింటే రోగాలు మాయం.. మెరిసే, అందమైన చర్మం మీ సొంతం..!!



జాక్‌ఫ్రూట్ లాగానే జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. జాక్‌ఫ్రూట్ గింజల్లో ఐరన్, కాల్షియం, కాపర్, పొటాషియం వంటి అంశాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలలో రిబోఫ్లావిన్, థయామిన్ కూడా ఉన్నాయి. ఇవి కళ్ళు, చర్మం, జుట్టుకు మేలు చేస్తాయి. అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పనస గింజలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. రక్తహీనతను అధిగమించడంలో జాక్‌ఫ్రూట్ గింజలు కూడా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. కావున, జాక్‌ఫ్రూట్ విత్తనాలను ఖచ్చితంగా తినండి. రక్తహీనతను అధిగమించడానికి జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజలు ఇనుముకు మంచి మూలం. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్ పరిమాణం పెరుగుతుంది. ఇది రక్తహీనతను దూరం చేస్తుంది. జాక్‌ఫ్రూట్ గింజల్లో మంచి మొత్తంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం కళ్ళకు చాలా ప్రయోజనకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో విటమిన్ ఎ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అందువల్ల, కంటి చూపును మెరుగుపరచడానికి, మీరు తప్పనిసరిగా జాక్‌ఫ్రూట్ గింజలను తినాలి. రోగ నిరోధక శక్తిని పెంచడంలో జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ సీడ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ సి గుణాలు ఉంటాయి. దీని కారణంగా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బూస్ట్ జాక్‌ఫ్రూట్ గింజల్లో కార్బోహైడ్రేట్లు మరియు విటమిన్ బి కాంప్లెక్స్ ఉంటాయి. ఇవి మీ ఆహారాన్ని శక్తిగా మార్చడంలో మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం ద్వారా మలబద్ధకం, కడుపు సంబంధిత సమస్యలు నయమవుతాయి.

# మధుమేహుల ఆరోగ్యంపై సబ్జా గింజల మ్యాజిక్..లాభాలు మామూలుగా లేవుగా!!

జీవనశైలి సరిగ్గా లేకపోతే, శరీరంలో అనేక వ్యాధులు రావడం ప్రారంభమవుతాయి. అలసట, అనారోగ్యం ఒక వ్యక్తిని ఒత్తిడికి గురి చేస్తుంది. చెడు ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా అనేక రోగాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ప్రజలు మధుమేహం, మలబద్ధకం వంటి ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మధుమేహం రావడం సర్వసాధారణం. నీరు, ఫైబర్ లేకపోవడం వల్ల మలబద్ధకం సమస్య ఏర్పడుతుంది. ఇటువంటి సమస్యలను తగ్గించడానికి లేదా ఉపశమనం పొందడానికి ఇంటి నివారణలు చక్కటి ఫలితాలను ఇస్తాయి. ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరంగా భావించే సబ్జా గింజలతో మధుమేహం, మలబద్ధకాన్ని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.. మధుమేహం నయం కాదు. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు, ఆయుర్వేద ఔషధాలు తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. సబ్జా విత్తనాల్లో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. మీరు తరచుగా మలబద్ధకంతో బాధపడుతుంటే, ప్రతిరోజూ సబ్జా గింజలను తినండి. ఇందులో పీచు పుష్కలంగా ఉండి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. మధుమేహంతో బాధపడేవారు సబ్జా గింజలను తీసుకోవచ్చు. వీటిని మీరు తాగే నీళ్లలో నానబెట్టుకుని తాగటం ఉత్తమం. ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగటం వల్ల ఫలితం ఉంటుంది. శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడుతుంది. తక్కువ నీరు త్రాగడం, సరైన జీవనశైలి కారణంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వస్తుంది. సబ్జా గింజలు వీలైనంత ఎక్కువ నీరు త్రాగడమే కాకుండా మూత్రనాళ ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తాయి.

# కొత్త వ్యాపారంలోకి పేటీఎం..

## త్వరలో క్యాబ్ సర్వీస్ ప్రారంభం..

ఫిన్‌టెక్ దిగ్గజం పేటీఎం కొత్త వ్యాపారంలోకి అడుగుపెడుతోంది. తన ప్లాట్ ఫాంలోని ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్డీసీ) ద్వారా ఆటో రిక్షా బుకింగ్ సేవలను ప్రారంభించనుంది. ఢిల్లీ, బెంగళూరు, చెన్నై నగరాల్లో ఆటో రిక్షా రైడ్ లను అందించేందుకు రైడ్ హెయిలింగ్ మార్కెట్‌లోకి అడుగు పెడుతుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. డిజిటల్ పేమెంట్ యాప్.. స్మార్ట్ ఫోన్ వినియోగ దారులందరికీ పరిచయం చేయనక్కర్లేని యాప్ పేటీఎమ్. దాదాపు ప్రతి ఒక్కరూ దీనిని ఉపయోగిస్తారు. ముఖ్యంగా డిజిటల్ పేమెంట్లు చేయడానికి వాడే నంబర్ వన్ యాప్ అని చెప్పవచ్చు. దీని యూజర్ల దేశంలో అధిక సంఖ్యలో ఉన్నారు. అయితే ఇటీవల ఆర్బీఐ ఆంక్షలతో పేటీఎం కుదేలైంది. అయినప్పటికీ తిరిగి పుంజుకునేందుకు పేటీఎం కొత్త వ్యాపారంలోకి అడుగు పెట్టడానికి సిద్ధమైంది. పెద్దసంఖ్యలో ఉన్న యూజర్లు తనకు ప్లస్ పాయింట్ మారే అవకాశం ఉందని భావిస్తోంది. పరీక్షల స్థాయిలో ఫీచర్.. ఈ కొత్త ఫీచర్ పరీక్షల స్థాయిలో ఉంది. చాలా తక్కువ మంది పేటీఎమ్ వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉంది. ఇప్పటికే రైడ్




హెయిలింగ్‌లో ఓలా, ఉబర్ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వాటికి పేటీఎం సవాలు విసురుతుందని భావిస్తున్నారు. పేటీఎం ప్రస్తుతం ఎంపిక చేసిన వినియోగదారులతో తన యాప్‌లో రైడ్ హెయిలింగ్ ఫీచర్‌ను పరీక్షిస్తోంది. తదుపరి దశలో క్యాబ్ బుకింగ్ సేవలను కూడా అందించనుంది. గత రెండేళ్లలో ఓఎన్డీసీలో ఫుడ్ డెలివరీ, కిరాణా, ఫ్యాషన్,ఎలక్ట్రానిక్స్ వంటి అనేక ఇ-కామర్స్ ఆఫర్‌లను పేటీఎం ప్రయోగాత్మకంగా ప్రారంభించి, విడుదల చేసింది. నమ్మయాత్రికి అనుసంధానం.. పేటీఎం యాప్‌లో బుక్ చేసిన ఆటో రిక్షాలు ఓఎన్డీసీ మద్దతు కలిగిన నమ్మ యాత్రి యాప్ కు అనుసంధానం చేశారు. ఇది సంప్రదాయ కమీషన్ విధానానికి విరుద్ధంగా డ్రైవర్ భాగస్వాములకు చందా రుసుముతో తన సేవలను అందిస్తుంది. నమ్మయాత్రి గత రెండేళ్లలో బెంగళూరు, ఢిల్లీ, కోల్‌కతా,ఇతర మెట్రోలతో సహా ఏడు నగరాల్లో 3.73 కోట్ల రైడ్‌లను అందించింది. వీటిలో ఎక్కువ భాగం ఆటో రైడ్‌లు. నగరాల్లో క్యాబ్ బుకింగ్‌లను కూడా ప్రారంభిస్తోంది. ఓఎన్డీసీ అంటే? ఓఎన్డీసీ అనేది ఓపెన్ ప్రోటోకాల్ ఆధారంగా పనిచేసే టెక్నాలజీ నెట్‌వర్క్. అలాగే మొబిలిటీ, గ్రోసరీ, ఫుడ్ ఆర్డర్, డెలివరీ, హోటల్ బుకింగ్, ప్రయాణం వంటి విభాగాల్లో సేవలు అందిస్తుంది. ఈ ప్లాట్‌ఫారమ్ లో కొనుగోలుదారులు, విక్రేతలు ఏ ఇతర అప్లికేషన్లను వాడినా ఆన్‌లైన్‌లో ఒకరితో ఒకరు కనెక్ట్ అవ్వవచ్చు. అలాగే లావాదేవీలు నిర్వహించడానికి కూడా అనుమతి ఉంది. కొనుగోలుదారులు, విక్రేతలు లావాదేవీలను నిర్వహించడానికి ఒకే ప్లాట్‌ఫారమ్, అదే మొబైల్ యాప్‌ను ఉపయోగించాల్సిన అవసరం లేదు. వివిధ అప్లికేషన్లను ఉపయోగించి వ్యాపార లావాదేవీలు చేయవచ్చు. 2022లో ప్రారంభం నమ్మ యాత్రి యాప్ 2022లో ప్రారంభమైంది. సుమారు 2.1 లక్షల మందికి పైగా డ్రైవర్లు, 50 లక్షల మంది కస్టమర్లతో భాగస్వామ్యం కలిగి ఉంది. బెంగళూరు, మైసూరు, హైదరాబాద్, కోల్‌కతాతో సహా ఏడు నగరాల్లో 3.3 కోట్లకు పైగా ట్రిప్పులను పూర్తి చేసింది. దేశంలో ప్రజా రవాణా సేవలను మెరుగుపరచడానికి గూగుల్ మ్యాప్స్, ఓఎన్డీసీతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకుంది.


## రూ. 69వేలకే ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్.. డెలివరీలు కూడా ప్రారంభం..

ఎలక్ట్రిక్ స్కూటర్ల శ్రేణిలో దేశంలోనే అగ్రశ్రేణి విక్రయదారుగా వెలుగుతోంది ఓలా ఎలక్ట్రిక్. తనకంటూ ఓ ప్రత్యేకమైన బ్రాండ్ ఇమేజ్ ను క్రియేట్ చేసుకుంది. అయితే దాని ధర విషయంలోనూ వినియోగదారులు కాస్త అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే ఇతర ఎలక్ట్రిక్ స్కూటర్లతో పోల్చితే ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ల ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ క్రమంలో అన్ని తరగతుల వారీగా అందుబాటులో ధరలో ఓ ఎలక్ట్రిక్ స్కూటర్ ను ఓలా ఎలక్ట్రిక్ లాంచ్ చేసింది. ఓలా ఎస్1ఎక్స్ పేరుతో వచ్చిన ఈ స్కూటర్ డెలివరీలను ఓలా ఇటీవల ప్రారంభించింది. ఇది ప్రస్తుతం ఓలా లైనప్ లో ఉన్న స్కూటర్లు అన్నింటిలోకి తక్కువ ధరకు లభ్యమవుతోంది. 2కేడబ్ల్యూ వేరియంట్ రూ. 69,999, 3కేడబ్ల్యూ రూ. 84,999, 4కేడబ్ల్యూ రూ, 99, 999 కి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ధరలన్నీ ఎక్స్ షోరూం. ప్రస్తుతం మన దేశంలో అందుబాటులో అన్ని స్కూటర్లలో కెల్లా ఇదే చవకైన స్కూటర్ గా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ల గురించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..2కేడబ్ల్యూ వేరియంట్.. ఓలా ఎస్1 ఎక్స్ 2కేడబ్ల్యూ వేరియంట్ కు సంబంధించిన వివరాలను చూస్తే.. సింగిల్ చార్జ్ పై 91 కిలోమీటర్ల రేంజ్ ని ఇస్తుంది. బ్యాటరీ ఫుల్ చార్జ్ అవడానికి 7.4 గంటలు పడుతుంది. యాక్సలరేషన్ కూడా ఎక్కువగా ఉంటుంది. కేవలం 4.1 సెకండ్లలోనే గంటకు సున్నా నుంచి 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. దీనిలో మోటార్ గరిష్ట పవర్ అవుట్ పుట్ 6కేడబ్ల్యూ ఉంటుంది. ఈ స్కూటర్లో ఎకో, నార్మల్, స్పోర్ట్స్ మోడ్స్ ఉంటాయి. గరిష్టంగా గంటకు 85 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించ గలుగుతుంది. ఈ స్కూటర్లో 3.5 అంగుళాల ఎల్సీడీ టచ్ స్క్రీన్ తో కూడిన ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంటుంది. 3కేడబ్ల్యూహెచ్, 4కేడబ్ల్యూహెచ్ వెర్షన్లు.. 3కేడబ్ల్యూ వెర్షన్లో కూడా అదే చార్జింగ్ టైం, అవే రైడింగ్ మోడ్స్ ఉంటాయి. అయితే ఫీచర్ల విషయంలోనే కొన్ని



అదనంగా యాడ్ అవుతాయి. అలాగే యాక్సలరేషన్ టైం, టాప్ స్పీడ్, రేంజ్ మారతాయి. 3కేడబ్ల్యూ వెర్షన్ 3.3 సెకండ్లలోనే 90 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. బ్యాటరి సింగిల్ చార్జ్ పై 151 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. అదే సమయంలో 4కేడబ్ల్యూహెచ్ వేరియంట్ గురించి చూస్తే 3కేడబ్ల్యూహెచ్ లో ఉన్న అన్ని అంశాలు ఉంటాయి. రేంజ్ మాత్రం అధికంగా ఉంటుంది. సింగిల్ చార్జ్ పై 190 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. మిగిలిన ఫీచర్లు, స్పెసిఫికేషన్లు అలాగే ఉంటాయి.

## ఆదాయపు పన్ను రిటర్న్‌లో ఫారం-16 అంటే ఏమిటి? ఇది ఎందుకు అవసరం!




ఆదాయపు పన్ను విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ చేసేవారు చాలా విషయాలపై అవగాహన ఉండాలి. ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్‌లో ఏ ఫారం దేనికి పని చేస్తుంది? ట్యాక్స్ మినహాయింపు కోసం ఎలాంటి ఫారాలు అవసరం తదితర వివరాలు తెలిసి ఉండాలి. ఆదాయపు పన్ను రిటర్న్‌ను ఫైల్ చేయడానికి ఫారం 16 అవసరం. ఇది లేకుండా పన్ను చెల్లింపుదారులు, ముఖ్యంగా ఉపాధి ఉద్యోగులు తమ పన్నులను జమ చేయలేరు. ఫారం 16 అంటే ఏమిటో తెలుసా? మీరు దీన్ని ఎక్కడ నుండి పొందుతారు? ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడానికి మీకు ఇది ఎందుకు అవసరం? ఫారం 16కి సంబంధించిన మొత్తం సమాచారాన్ని తెలుసుకుందాం. మీకు ఫారం 16 ఎందుకు అవసరం? ఉద్యోగస్తులకు ఐటీఆర్ ఫైల్ చేయడానికి ఫారం 16 అవసరం. ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేస్తున్న అసెస్‌మెంట్ సంవత్సరం జూన్ 15 నాటికి కంపెనీలు తమ ఉద్యోగులకు ఫారమ్ 16ను జారీ చేయాల్సి ఉంటుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఫారమ్ 16 (అసెస్‌మెంట్ ఇయర్ 2024-25) జూన్ 15, 2024లోపు జారీ చేయాలి. ఫారం 16 అంటే ఏమిటి? ఫారం 16 అనేది ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 203 ప్రకారం జారీ చేయబడిన సర్టిఫికేట్. ఇది ఒక ఉద్యోగి సంపాదించిన జీతం, యజమాని (కంపెనీ) అతని జీతం నుండి తీసివేయబడిన పన్నుల గురించి సమాచారాన్ని అందిస్తుంది. ఫారమ్ 16 యజమాని అంటే మీ కంపెనీ టీడీఎస్ డిపాజిట్ చేసిందో లేదో నిర్ణయిస్తుంది. ఫారమ్ 16 అనేది ఈ మొత్తం సమాచారాన్ని కలిగి ఉన్న సర్టిఫికేట్. ఇది ఉద్యోగి సంపాదించిన ఆదాయం, అలవెన్సులు, తగ్గింపులను కలిగి ఉంటుంది. ఉద్యోగి చెల్లించిన పన్ను ఫారమ్ 16 ఆదాయ రిటర్న్ ఫైల్ గురించి, మీ ఆదాయం గురించి ఇతర సమాచారాన్ని అందిస్తుంది. ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడానికి ఫారం 16 అవసరం. ఇది మీ ఆదాయం, తగ్గింపులను ఖచ్చితంగా నివేదించడంలో మీకు సహాయపడుతుంది. పన్ను వాపసును క్లెయిమ్ చేయడంలో ఆదాయపు పన్ను కూడా సహాయపడుతుంది. ఫారమ్ 16లో పార్ట్ అంటే ఏమిటి? ఫారమ్ 16లోని పార్ట్ ప్రతి త్రైమాసికంలో తీసివేయబడిన టీడీఎస్ గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. ఫారం ఉద్యోగి పేరు, చిరునామా కంపెనీ పేరు, చిరునామా ఉద్యోగి పాన్ నంబర్ కంపెనీ పాన్ నంబర్ యజమాని పన్ను మినహాయింపు ఖాతా సంఖ్య ఫారమ్ 16 పార్ట్ మూల వేతనం ఇంటి అద్దె భత్యం రవాణా భత్యం తగ్గింపు 80%కింద తీసుకున్న మినహాయింపు గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. 80% కింద తీసుకున్న మినహాయింపు గురించి సమాచారం సెక్షన్ 80డి కింద ఆరోగ్య బీమా ప్రీమియం సెక్షన్ 80% కింద మినహాయింపు సెక్షన్ 80% కింద మినహాయింపు సెస్, సర్‌ఛార్జ్ సమాచారం ఫారమ్ 16ని ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోండి ఆ తర్వాత ఫారమ్ డౌన్‌లోడ్‌కి వెళ్లండి. తర్వాత ఆదాయపు పన్ను ఫారమ్ ట్యాబ్‌పై క్లిక్ చేయండి. తరచుగా ఉపయోగించే ఫారమ్‌లలో ఫారమ్ 16ని ఎంచుకోండి. ఫారమ్ 16 అవసరమయ్యే ఆర్థిక సంవత్సరాన్ని ఎంచుకోండి. ఫారమ్ 16 కింద పీడీఎఫ్ ఆప్షన్‌న ఎంచుకోండి. ఫారమ్ తదుపరి విండోలో డౌన్‌లోడ్ అవుతుంది.

## డబ్బులు ఎక్కడ ఇన్వెస్ట్ చేయాలో తెలియడం లేదా.? ఇదే బెస్ట్ ఆప్షన్

కరోనా తదనంతర పరిస్థితుల నేపథ్యంలో చాలాలో మంది డబ్బు పొదుపై చేయడంపై ఆసక్తిపెరిగింది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా డబ్బులను పొదుపుచేయాలని చేస్తున్నారు. ఇందులో భాగంగానే రకరకాల మార్గాలను ఎంచుకుంటున్నారు. అయితే ఎలాంటి రిస్క్ లేకుండా సొమ్ముకు భద్రతతో పాటు మంచి రిటర్న్స్ వచ్చే వాటిపై దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ పోస్టాఫీస్ రకరకాల పథకాలను అందిస్తున్నాయి. అలాంటి ఓ బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పోస్టాఫీస్ గ్రామ్ సురక్ష స్కీమ్ పేరుతో పథకాన్ని అందిస్తోంది. ఈ పథకం ద్వారా ఉద్యోగ విరామం తర్వాత ఆర్థికంగా ఎలాంటి ఢోకా లేకుండా ఉండొచ్చు. ఇంతకీ ఈ పథకం ఏంటి.? దీంతో కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. పోస్టాఫీస్ ఈ పథకాన్ని 1955లో ప్రవేశపెట్టారు. ఈ పథకంలో చేరిన వ్యక్తి 80 ఏళ్ల తర్వాత దాని ఫలాలు పొందుతాడు. ఒకవేళ స్కీమ్‌లో చేరిన వ్యక్తి మధ్యలోనే మరణిస్తే మొత్తం డబ్బులను నామినీకి లేదా కుటుంబ సభ్యులకు అందిస్తారు. 19 నుంచి 55 ఏళ్ల మధ్య వయసున్న వారు ఈ స్కీమ్‌లో చేరడానికి అర్హులుగా చెప్పొచ్చు. ప్రీమియంను మూడు నెలలు, ఆరు నెలలు లేదా ఏడాదికి ఒకసారి చొప్పున చెల్లించే అవకాశం ఉంది. అదే విధంగా పథకం మెచ్యూరిటీ 55, 58, 60 ఏళ్లుగా ఉంటుంది. ఉదాహరణకు మీకు మెచ్యూరిటీ తర్వాత రూ. 31 లక్షలు పొందాలనుకుంటే 9 ఏళ్ల వయసులో ఉన్న సమయంలో పథకాన్ని ప్రారంభించాలి. రూ.10లక్షల మొత్తానికి పాలసీ తీసుకున్నారని అనుకోండి. దానికి55ఏళ్ల వరకూ ప్రీమియం చెల్లిస్తే.. మెచ్యూరిటీ తర్వాత మీకు రూ. 31.60లక్షల రాబడి వస్తుంది. ఇందు కోసం నెలకు రూ. 1500 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అలాకాకుండా 58ఏళ్ల కాల వ్యవధితో తీసుకుంటే మెచ్యూరిటీ తర్వాత మీకు రూ. 33.4 లక్షలు..ఒకవేళ 60ఏళ్ల వ్యవధి తీసుకుంటే రూ. 34.60 లక్షలు వస్తాయి.

## రైలు ప్రయాణంలో మీ ఫోన్ పోయిందా.. నో టెన్షన్! వెంటనే ఈ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి

రైలులో ప్రయాణిస్తున్నప్పుడు మీ ఫోన్ పొరపాటున పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా, దాన్ని తిరిగి పొందడం దాదాపు అసాధ్యం అనిపిస్తుంది. కానీ ఇప్పుడు మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైలులో మీ పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి పొందేందుకు భారతీయ రైల్వే సంచార్ సతి పోర్టల్‌తో చేతులు కలిపింది. దీని సహాయంతో ప్రజలు ప్రయాణించేటప్పుడు పోగొట్టుకున్న ఫోన్‌లను తిరిగి పొందడం చాలా సులభం అవుతుంది. పోగొట్టుకున్న ఫోన్ గురించి ఇక్కడ ఫిర్యాదు చేయండి ప్రజల ప్రయాణానికి, వారి భద్రతకు సాధికారత కల్పించేందుకు టెలికమ్యూనికేషన్స్ విభాగం భారతీయ రైల్వేతో చేతులు కలిపిందని టెలికాం డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఇందులో రైలులో ప్రయాణిస్తున్నప్పుడు మీరు పోగొట్టుకున్న లేదా దొంగిలించిన ఫోన్‌ని ఇప్పుడు సంచార్ సతి పోర్టల్‌లో నివేదించవచ్చు. గత వారం నివేదించబడిన 25 ఫోన్‌లలో 10 రికవరీ అయినట్లు డిపార్ట్‌మెంట్ తెలిపింది. సంచార్ సతి పోర్టల్ అంటే ఏమిటి? టెలికాం మంత్రి అశ్విని వైష్ణవ్ గత ఏడాది మేలో సంచార్ సతి పోర్టల్‌ను ప్రారంభించారు. సంచార్ సాథీ సహాయంతో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగతనానికి గురైనా, దాన్ని ఎలా బ్లాక్ చేయవచ్చు, ట్రాక్ చేయడం.. ట్రేస్ చేయడం వంటివి చేసువచ్చు. ఇది అతని డేటా, వ్యక్తిగత విషయాలను సురక్షితంగా ఉంచడంలో సహాయపడుతుంది. సదరు వ్యక్తి సిమ్ కార్డుతో పాటు ఫోన్‌ను కూడా బ్లాక్ చేయవచ్చు. సంచార్ సతి పోర్టల్‌ను ఉపయోగించి ఇప్పటివరకు 40 లక్షలకు పైగా మోసపూరిత కనెక్షన్‌లను గుర్తించారు. కమ్యూనికేషన్ భాగస్వామి ఎక్కడ ఉపయోగపడుతుంది? మొబైల్ ఫోన్ పోయినా లేదా దొంగిలించబడినా, దానిని ఎలా బ్లాక్ చేయడం.. ట్రాక్ చేయడం.. ట్రేస్ చేయడం వంటివి చేయవచ్చు. ఇది దాని డేటాను, వ్యక్తిగత విషయాలను సురక్షితంగా ఉంచడంలో సహాయపడుతుంది.

# వ్యాపారం

## రైలులో ఫుట్‌బోర్డు ప్రయాణం చేస్తున్నారా.? అయితే ఇది తెలుసుకోండి..!



నిత్యం వందల కిలోమీటర్లు ప్రయాణించే రైళ్లలో కేవలం రెండు నుంచి మూడు జనరల్ బోగీలు మాత్రమే ఉంటాయి.. అందులోనూ ఒకటి స్త్రీలకు కేటాయిస్తారు. వాటిలోను సుమారు రెండు రాష్ట్రాల నుంచి మూడు రాష్ట్రాల కు చెందిన ప్రయాణికులు వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది.. అందులో సీటు దొరికితే డోంట్ వరీ లేదంటే టాయిలెట్స్ దగ్గరరో లేదంటే జనాలు కూర్చునే సీట్ల క్రిందలో పడుకొని ప్రయాణం చేస్తూ వుంటారు.. అది లేదంటే ప్రమాదకరంగా తలుపుల దగ్గర పుట్ బోర్డు ప్రయాణాలు చేస్తూ ఉంటారు. పుట్ బోర్డు ప్రయాణం ఎంత ప్రమాదమని హెచ్చరించిన చాలా మంది యువకులు ఆమాటలను పెడచెవిన పెడుతున్నారు.. సరదా పేరుతో పుట్ బోర్డు ప్రయాణాలు చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. రైళ్లలో చాలా మంది ప్రయాణికులు చాలా దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తూ ఉంటారు. జనరల్ బోగిలలో కాలు కూడా పెట్టలేనతగా కిక్కిరిసిపోతాయి. అలానే ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడి వేల కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ ఉంటారు. కొంచెం స్థలం దొరికితే రైలు తలుపుల దగ్గర కూర్చొని ప్రయాణం చేసిన సందర్భాలు ఉంటాయి.. అలా కూర్చొని సెల్ ఫోన్ చూడడం ,రైలు అప్పుడప్పుడు కుదుపులకు గురికావడంతో పుట్ బోర్డు దగ్గర ఉన్నవారు రైలు నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. ఇలా చాలా మంది యువకులు పుట్ బోర్డు ప్రయాణం చేసి రైలు నుండి కిందపడి తీవ్ర గాయలై మృతి చెందిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి ప్రమాదాల నివారణకు రైల్వే శాఖ మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలి. పుడ్ బోర్డు దగ్గర ఎవరు కూర్చొని ప్రయాణాలు చేయకుండా రైల్వే పోలీసులు చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చు.. అయితే రైలు పుడ్ బోర్డు ప్రయాణం చేయవద్దు అని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కొందరు యువకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైల్వే అధికారులు చెప్తున్నారు. ఫలితంగా ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు వెల్లడిస్తున్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి రైలులో జనరల్ బోగీల సంఖ్యను ఇప్పుడున్న రెండు నుంచి ఐదుకు పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ఎక్స్‌ప్రెస్ , సూపర్ ఫాస్ట్ రైళ్లలో రెండు జనరల్ బోగీలు మాత్రమే ఉంటాయి. దేశవ్యాప్తంగా కోట్ల సంఖ్య రైళ్లలో రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. వారికి సరిపడా జనరల్ బోగీలు లేక తొక్కిసలాటలు , పుట్ బోర్డు ప్రయాణం చేయడం సర్వ సాధారణంగా మారింది. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## వాహనదారులకు గుడ్‌న్యూస్.. ఇకపై ఆర్‌సీ, లైసెన్స్ వెంట పెట్టుకోనక్కర్లేదు..




ట్రాఫిక్ రూల్స్ మారాయ్. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా బండి తీసుకుని రోడ్డెక్కితే.. జేబుకు తడిసిమోపెడు అయినట్టే. ఒక డ్రైవింగ్ లైసెన్స్ మాత్రమే కాదు..ఆర్‌సీ, పొల్యూషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ ఇలా వాహనానికి సంబంధించి అన్ని డాక్యుమెంట్స్ ఉంటేనే కుదురుతుంది. లేదంటే మోటార్ వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలే. ఒకవేళ మీరెప్పుడైనా కంగారుగా ఇంట్లో లైసెన్స్, ఇతర పత్రాలను మర్చిపోయి.. మీ వాహనంతో సహా ట్రాఫిక్ పోలీసులకు తనిఖీల్లో దొరికారంటే..! కచ్చితంగా రూ. 5 వేల వరకు ఫైన్ చెల్లించాల్సిందే. అందుకే డ్రైవింగ్ లైసెన్స్ మోస్ట్ ఇంపార్టెంట్. అయితే మీకు ఇప్పుడొకటి చెప్పనా.? ఈ ఒక్క యాప్ ఉంటే.. లైసెన్స్, ఆర్‌సీ లాంటివి ఏవి కూడా మీ వెంట పెట్టుకోనక్కర్లేదు. ఎందుకంటే.! వాహనానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌ను ఒకే చోట పొందేలా పలు యాప్‌లను రూపొందించింది కేంద్ర ప్రభుత్వం. అవే మొబైల్ యాప్‌లు. డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పొల్యూషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ లాంటి డాక్యుమెంట్స్‌ను మీరు ఈయాప్‌లలో అప్‌లోడ్ చేసుకోవచ్చు. దీంతో మీకు అవసరమె నప్పుడల్లా.. ఎప్పుడైనా, ఎక్కడైనా లైసెన్స్, ఆర్‌సీని ఉపయోగించుకోవచ్చు. ఈ రెండు యాప్‌లు దేశవ్యాప్తంగా చెల్లుబాటులో ఉన్నాయ్. దీంతో డైవింగ్ చేసేటప్పుడు మీ దగ్గర అవసరమైన డాక్యుమెంట్స్ హార్డ్ కాపీలు లేకున్నా పర్లేదు. 2018వ సంవత్సరం నుంచి కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఈ డిజిలాకర్, యాప్‌లలో అప్‌లోడ్ చేసిన పత్రాలను ఒరిజినల్‌విగా నిర్ధారించాలని చెప్పడం.. మీ దగ్గర ఈ యాప్ ఉన్నా ఇకపై నో ప్రాబ్లం.

## బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్.. అదిరిపోయే సరికొత్త రీఛార్జ్ ప్లాన్స్..!

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఒక ప్రభుత్వ భారతీయ టెలికాం కంపెనీ. టెలికాం కంపెనీ తన ప్రీపెయిడ్ కస్టమర్ల కోసం రెండు కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌లను తీసుకొచ్చింది. టెలికాం కంపెనీ 4% సేవను ప్రారంభించేందుకు కష్టపడుతోంది. అయితే వినియోగదారులను అలరించడానికి, అలాగే వారి నెట్‌వర్క్‌ను విడిచిపెట్టకుండా నిరోధించడానికి కొత్త ఆఫర్‌లు, ప్లాన్‌లను తీసుకువస్తోంది. రెండు కొత్త ప్లాన్‌ల ధర రూ.58, రూ.59. రూ.58 ప్లాన్ డేటా వోచర్ అయితే రూ.59 ప్లాన్ రెగ్యులర్ సర్వీస్ వాలిడిటీతో ప్రీపెయిడ్ ప్లాన్. వాటి ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. రూ.58 ప్రీపెయిడ్ ప్లాన్ బీఎస్ఎన్ఎల్ రూ.58 ప్రీపెయిడ్ ప్లాన్ డేటా వోచర్, దాని ప్రయోజనాలను పొందడానికి, వినియోగదారులు యాక్టివ్ ప్లాన్‌ను కలిగి ఉండాలి. రూ.58 ప్లాన్ 7 రోజుల వ్యాలిడిటీ, 2జీబీ రోజువారీ డేటాతో వస్తుంది. అయితే డేటా అయిపోయిన తర్వాత డేటా వేగం 40కి తగ్గుతుంది. రూ.59 ప్రీపెయిడ్ ప్లాన్ బీఎస్ఎన్ఎల్ రూ.59 ప్రీపెయిడ్ ప్లాన్ 7 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ రోజుకు 1జీబీ డేటా, అపరిమిత వాయిస్ కాలింగ్‌తో వస్తుంది. ఈ ప్లాన్‌తో ఎలాంటి ఎస్ఎంఎస్ ప్రయోజనం చేర్చలేదు. ఈ ప్లాన్‌ను ఉపయోగించేందుకు రోజువారీ ఖర్చు రూ.8.43. షార్ట్ టర్మ్ ప్లాన్‌ల కోసం చూస్తున్న కస్టమర్లకు ఇది ఉపయోగపడుతుంది. మీరు ఎక్కువ కాలం చెల్లుబాటుతో ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే మీరు బీఎస్ఎన్ఎల్ ఇతర ప్లాన్‌లను చూడవచ్చు. రూ.197 రీఛార్జ్ ప్లాన్ బీఎస్ఎన్ఎల్ రూ.197 ప్లాన్ వాలిడిటీ 70 రోజులు. అంటే, మీరు రూ.197కి 2 నెలల 10 రోజుల చెల్లుబాటును పొందుతారు. దీని ప్రకారం 70 రోజులకు దీని నెలవారీ ఖర్చులు చూస్తే రూ.84 వస్తుంది. ఈ ప్లాన్ రోజువారీ ధర రూ.2 కంటే కొంచెం ఎక్కువ. 30 రోజుల ప్లాన్‌ను పరిశీలిస్తే, ఈ ప్లాన్ ఖరీదు రూ.84. మీరు తక్కువ బడ్జెట్ ప్లాన్‌ల కోసం చూస్తున్నట్లయితే, ఈ ప్లాన్ మీకు ఉపయోగకరంగా ఉంటుంది.



## అడివిశేష్‌తో మృనాల్ ఠాగూర్ సినిమా

### డెకాయిట్ మూవీ ఫస్ట్ లుక్ వైరల్

టాలీవుడ్ హీరో అడివిశేష్ కాంపౌండ్ నుంచి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయని తెలిసిందే. వీటిలో ఒకటి డెకాయిట్ . షనీల్ డియో కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. అంతా అనుకున్నట్టుగా ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్‌ను ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఫైనల్ చేశారు. చాలా రోజుల తర్వాత సస్పెన్స్‌కు తెరదించుతూ కొత్త లుక్ విడుదల చేశారు. డెకాయిట్ టీం కొత్త పోస్టర్‌లో మృణాల్ ఠాకూర్ ఓ చేత్తో స్టీరింగ్ తిప్పుతూ.. మరోచేతిలో పిస్తోల్ పట్టుకొని కనిపిస్తుంది. పక్కనే అడివి శేష్ సిగరెట్ వెలిగిస్తున్నాడు. అవును వదిలేసాను.. కానీ మనస్ఫూర్తిగా ప్రేమించాను.. అడివిశేష్‌కు బర్త్ డే విషెస్ తెలియజేసింది మృణాల్ ఠాకూర్. డెకాయిట్‌లో హీరోహీరోయిన్లిద్దరూ ఏదో మిషన్‌లో పాల్గొంటున్నట్టుగా ఉన్న తాజా పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు అమాంతం పెంచేస్తుంది. ఈ ఏడాది ఫ్యామిలీ స్టార్, కల్కి 2898 ఏడీ చిత్రాల్లో మెరిసిన మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నాలుగు హిందీ సినిమాల్లో నటిస్తోంది. అడివి శేష్ మరోవైపు వినయ్ కుమార్ దర్శకత్వం 'గూఢచారి' సీక్వెల్ 'జీ2'లో కూడా నటిస్తున్నాడు. ఈ మూవీ పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌లపై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



## ఏడాదికో సినిమా చేయాలనుకుంటున్నా... : అమీర్‌ఖాన్

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు అమీర్ ఖాన్. ఇండస్ట్రీకి ఎన్నో సూపర్ హిట్స్ అందించిన అమీర్ ఖాన్.. చాలా రోజులుగా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నాడు. తాజాగా ఓ చిట్‌చాట్ సెషన్‌లో ఈ స్టార్ హీరో చేసిన కామెంట్స్ అభిమానులు, ఫాలోవర్లలో ఫుల్ జోష్ నింపుతున్నాయి. ఓ నటుడిగా ఏడాదికో సినిమా చేయాలని అనుకుంటున్నానన్నాడు అమీర్‌ఖాన్. అంతేకాదు వచ్చే పదేళ్లలో మరిన్ని సినిమాలను నిర్మించాలను కుంటున్నానన్నాడు. అంతేకాదు తన డ్రీమ్ ప్రాజెక్ట్ మహాభారత్‌ను తెరకెక్కించాలను కుంటున్నట్టు చెప్పాడు. ఒకవేళ నేను ఈ సినిమా చేయగలిగితే.. ఈ ప్రాజెక్టుతో ప్రతీ భారతీయుడు గర్వపడేలా చేయాలని, భారతదేశం గురించి ప్రపంచానికి చూపిం చాలనుకుంటున్నానన్నాడు. అవార్డ్స్ షోలకు నో చెప్పడం గురించి ప్రశ్నించగా.. సినిమా అనేది సబ్జెక్ట్ ఓరియెంటెడ్‌గా సాగుతుంది.. ప్రతీ సినిమా సొంత కథను కలిగి ఉంటుందని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం సితారే జమీన్ పర్, కూలీ, లాహోర్ 1947 సినిమాలు అమీర్ ఖాన్ ఖాతాలో ఉన్నాయి. తలైవా నటిస్తోన్న కూలీ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుండగా.. సతారే జమీన్ పర్, లాహోర్ 1947 చిత్రాలకు నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు. మరి తాజా కామెంట్స్‌తో అమీర్‌ఖాన్ నుంచి ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలుండబోతున్నాయని అర్థం చేసుకోవచ్చు.



## స్పిరిట్‌లో మృణాల్..!

అరంగేట్రం చేసిన అనతికాలంలోనే తెలుగులో మంచి గుర్తింపును సంపాదించుకుంది మరాఠీ భామ మృణల్ ఠాకూర్. సీతారామం, హాయ్ నాన్న చిత్రాల్లో ఈ భామ అభినయానికి ప్రశంసలు లభించాయి. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ హిందీ సినిమాలపై ఎక్కువ దృష్టి పెట్టింది. అక్కడ నాలుగు ప్రాజెక్ట్స్‌లో నటిస్తూ బిజీగా ఉంది. తాజా సమాచారం ప్రకారం ఈ భామ తెలుగులో బంపరాఫర్‌ను దక్కించుకున్నట్లు తెలిసింది. ప్రభాస్ 'స్పిరిట్' చిత్రంలో ఆమె కథానాయికగా నటించనున్నట్లు వార్తలొస్తున్నాయి. సందీప్‌రెడ్డి వంగా డైరెక్ట్ చేయబోతున్న 'స్పిరిట్' మూవీ ఇప్పటికే పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమా ఇదే కావడంతో భారీ అంచనాలేర్పడ్డాయి. ప్రస్తుతం ఈ సినిమా ప్రీప్రొడక్షన్ దశలో ఉంది. జనవరిలో షూటింగ్ మొదలుకానున్నట్లు సమాచారం. ఈ సినిమాలో కథానాయికగా మృణాల్ ఠాకూర్ ఖరారయ్యే అవకాశాలున్నాయని ముంబయి సినీ సర్కిల్స్‌లో వార్తలొస్తున్నాయి. ఇదే గనుక నిజమైతే మృణాల్ ఠాకూర్ కెరీర్‌లోనే ఇదే అతిపెద్ద ఆఫర్ అవుతుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.



తొలసారి నాగచైనత్యను శోభిత అప్పుడే చూసిందంట..! టాలీవుడ్ సెలబ్రిటీలు అక్కినేని నాగచైతన్య-శోభిత ధూళిపాళ్ల ఇటీవలే వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారని తెలిసిందే. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ ఇద్దరు తమ ప్రయాణానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను తాజాగా ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. 2018లో నాగార్జున నివాసంలో నాగచైతన్య-శోభిత తొలిసారి కలిశారట. స్పై సినిమా గూడచారిలో తన యాక్టింగ్‌కు ఇంప్రెస్ అయి చైతూ నాన్న నాగార్జున ఇంటికి ఆహ్వానించారని చెప్పింది శోభిత. ఇక సోషల్ మీడియాలో ఒకరినొకరు యాడ్ చేసుకున్న వీరిద్దరూ 2022లో మొదటి సారి చిట్ చాట్ చేశారు. ఆహారం పట్ల తమకున్న ఇష్టం, ప్రేమ గురించి నెట్టింట షేర్ చేసుకున్నారు. ఇద్దరూ ఎప్పుడు కలిసినా ఆహారం గురించి చర్చించుకునేవాళ్లమంది శోభిత. చైతూ తనను తెలుగులో మాట్లాడమని ఎప్పుడూ అడిగేవాడని.. తెలుగులో మాట్లాడటం వల్ల తమ రిలేషన్‌షిప్ మరింత బలపడిందని చెప్పింది. ఇక రెండు వారాల తర్వాత నాగ చైతన్య తనతో కలిసి లంచ్ చేయడానికి ఫ్లైట్‌లో ముంబైకి వచ్చాడని శోభిత పేర్కొంది. అది చాలా మనోహరమైన విషయం. నేను నెట్టింట టెక్స్టింగ్ చేసేందుకు.. సోషల్ మీడియాలో కమ్యూనికేట్ చేయడానికి అభిమానిని కాదని.. అమెజాన్ ప్రైమ్ వీడియో ఈవెంట్‌లో తాము మళ్లీ కలుసుకున్నామని.. తాను రెడ్ డ్రెస్‌లో ఉండగా.. చైతూ బ్లూ సూట్‌లో ఉన్నాడంటూ చెప్పుకొచ్చింది చెప్పింది. తాము తొలిసారి ముంబైలోని ఓ కేఫ్‌లో కలుసుకున్నామన్న శోభిత.. అప్పుడు తాను ముంబైలో..నాగచైతన్య హైదరాబాద్‌లో ఉండేవాళ్లమంది. తన కోసం చైతూ తరచూ హైదరాబాద్ నుంచి ముంబైకి వచ్చేవాడని తెలిపింది. ఇప్పుడీ కామెంట్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నాగచైతన్య ఫ్యామిలీ న్యూఇయర్ వేడుకలకు నన్ను ఆహ్వానించారు. ఆ తర్వాతి ఏడాదే చైతన్య తన కుటుంబాన్ని కలిశాడని చెప్పింది శోభిత. ఒకరినొకరు అర్థం చేసుకున్న తర్వాత ఈ ఏడాది గోవాలో పెళ్లి ప్రపోజల్ తీసుకొచ్చినట్టు చెప్పింది.

### టాలీవుడ్ మరింత దగ్గరగా విజయ్‌సేతుపతి

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని విజయ్ సేతుపతి. ఈ స్టార్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం విడుదల పార్ట్ 2. కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మక్కళ్ సెల్వన్ టీం ప్రమోషన్స్‌లో భాగంగా హైదరాబాద్‌లో సందడి చేసింది. కాగా సైరా నరసింహారెడ్డి సినిమాలో కీలక పాత్రలో నటించిన విజయ్ సేతుపతి.. లీడ్ రోల్‌లో డైరెక్ట్‌గా తెలుగు సినిమా మాత్రం చేయలేదు. ప్రమోషన్స్ సందర్భంగా విజయ్ సేతుపతి లీడ్ రోల్‌లో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చే విషయంపై క్లారిటీ ఇచ్చాడు. టాలీవుడ్ దర్శకులు సిద్ధం చేసిన కథలను వింటున్నానని.. తెలుగు సినిమా డెబ్యూకు అవకాశముందని హింట్ ఇచ్చేశాడు. టాలీవుడ్ డెబ్యూపై స్పందిస్తూ.. నేను అదే పనిలో ఉన్నా. త్వరలోనే అది జరుగవచ్చున్నాడు విజయ్ సేతుపతి. ఇప్పుడీ కామెంట్స్‌తో అభిమానులు, మూవీ లవర్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇదే నిజమైతే మరి విజయ్ సేతుపతిని తెలుగులో ఎలివేట్ చేసే ఆ దర్శకుడెవరన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా విడుదల పార్ట్ 2లో సూరి మరో ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మంజు వారియర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.






## జనసేన పార్టీలో చేరుతున్నారనే ప్రచారంపై మంచు క్లారిటీ

### శోభా నాగిరెడ్డి జయంతి సందర్భంగానే ఇక్కడకు వచ్చా : మంచుమనోజ్

మంచు మనోజ్ రాజకీయాల్లోకి రాబోతున్నాడనే వార్త ఇటీవల వైరల్‌గా మారింది. మంచు ఫ్యామిలీతో విబేధాలు కలకలం రేపుతున్న తరుణంలో మనోజ్ జనసేనలోకి చేరుతాడని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో తన పొలిటికల్ ఎంట్రీపై మంచు మనోజ్ క్లారిటీ ఇచ్చాడు. శోభా నాగిరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం నాడు ఆళ్లగడ్డకు వచ్చిన మంచు మనోజ్.. రాజకీయాల్లోకి రాబోతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై స్పందించారు. పొలిటికల్ ఎంట్రీపై ప్రస్తుతానికి తానేమీ చెప్పలేనంటూ విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. మీరు జనసేనలోకి వెళ్లబోతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై ఏం సమాధానం చెబుతారని అడగ్గా.. నో కామెంట్స్ అంటూ నవ్వుతూ వెళ్లిపోయాడు. తన అత్తయ్య శోభా నాగిరెడ్డి జయంతి సందర్భంగా నివాళులు అర్పించేందుకు మాత్రమే ఆళ్లగడ్డకు వచ్చినట్లు మంచు మనోజ్ వివరించారు. తమ కూతురు దేవసేన శోభను తొలిసారిగా ఆళ్లగడ్డకు తీసుకొచ్చామని చెప్పారు. జయంతి రోజునే తీసుకొద్దామనే ఉద్దేశంతో ఇన్నాళ్లూ ఇక్కడకు తీసుకురాలేదని తెలిపారు. మా ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కలిసి ఇక్కడకు వచ్చారని అన్నారు. తన కోసం ఆళ్లగడ్డకు తరలివచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com